మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగుళాంబ గద్వాల / నారాయణపేట



### అమరచింత మున్సిపాలిటీ పాలకవర్గం..

# అభివృద్ధిపై బాధ్యతయుతంగా పని చేయాలి

- రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి
- ఘనంగా మున్సిపాలిటీ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారోత్సవం
- అమరచింత మున్సిపల్ ఛైర్మన్‌గా జింక సువర్ణ, వైస్ ఛైర్మన్‌గా రాధమ్మ



ప్రమాణ స్వీకార కార్యక్రమంలో మాట్లాడుతున్న రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి



అమరచింత మున్సిపల్ ఛైర్మన్‌గా జింక సువర్ణ బాధ్యతలు స్వీకరణ

**అమరచింత మార్చి 21.ప్రభాతవార్త:** అమరచింత మున్సిపాలిటీ అభివృద్ధిపై అమరచింత మున్సి పాలిటీ పాలకవర్గం బాధ్యతయుతంగా పనిచేయాలని రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి, డాక్టర్ వాకిటి శ్రీహరి అన్నారు. శనివారం అమరచింత మున్సిపల్ కార్యాలయం ఆవరణలో మున్సి పాలిటీ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకార ఉత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అమర చింత మున్సిపల్ నూతన చైర్పర్సన్ జింక సువర్ణ, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ రాధమ్మ ను వారి చాంబర్లో ప్రత్యేక పూజలు నిర్వహించి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి, పిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి, కేశం నాగరాజుగౌడ్‌తో కలిసి మాట్లాడుతూ, అమరచింత మున్సిపాలిటీ అభివృద్ధిని పార్టీలకతీతంగా అభివృద్ధి చేసుకోవడానికి పట్టణ ప్రజలు అవకాశం ఇచ్చారని ప్రజాప్రతినిధులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. అమరచింత మున్సిపాలిటీ తో పాటు మండలంలోని నందిమల్ల, ధర్మాపూర్, మస్తీపూర్ జూరాల ప్రాజెక్టుకు ప్రజల సౌకర్యం కోసం రోడ్లు వేశామని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలనలో ఇండ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతులకు వడ్డీ లేని రుణాలు, రైతు భరోసా, అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని ఆయన అన్నారు. అలాగే అమరచింత పట్టణంలోని ఇండ్లులేని నిరుపేదలకు దుంపై కుంటలో ప్లాట్ల పంపిణీ కార్యక్రమం మొదలు పెడుతున్నామని, అలాగే 16 కోట్ల నిధులతో ప్రభుత్వ కార్యాలయాలను నిర్మాణం చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. అమరచింత మున్సిపాలిటీ అభివృద్ధికి 15 కోట్ల నిధులు ఉన్నాయని పట్టణంలో సిసి రోడ్లు డ్రైనేజీలు పనులు చేపట్టాలని ఆయన పాలకవర్గాన్ని సూచించారు. అలాగే అమరచింత పెద్ద చెరువు సుందరీ కరణ పనుల కోసం మూడు కోట్లనిధులు మంజూరయ్యాయని, త్వరలో పనులు ప్రారంభమవుతాయని ఆయన తెలిపారు. ఇండ్లు లేని పేదలు ఇందిరమ్మ ఇండ్ల కు దరఖాస్తు చేసుకోవాలని, అమరచింత పట్టణానికి 500ఇండ్లు మంజూరు చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. అమరచింత మున్సిపాలిటీకి నూతన జెసిబి తోపాటు డోజర్ యంత్రాలను మంజూరు చేస్తానని ఆయన పాలకవర్గానికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అమరచింత మున్సిపల్ చైర్ పర్సన్ జింక సువర్ణ, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్, రాధమ్మ, కౌన్సిలర్లు మాధవి, రాములు, కమిషనర్ నదీమ్, కాంగ్రెస్ పార్టీ పట్టణ మండల అధ్యక్షులు అరుణ్ కుమార్, కేజీ మహేందర్ రెడ్డి, తహసిల్దార్ జేకే మోహన్, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి, రమేష్ ముదిరాజ్, ఆయా గ్రామాల సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జూరాల బ్రిడ్జి నిర్మాణం ఆపడం ఎవరితరం కాదు : మంత్రి వాకిటి శ్రీహరి



ఇందిరమ్మ ఇంటి ప్రారంభోత్సవంలో పాల్గొన్న మంత్రి వాకిటి శ్రీహరి

**ఆత్మకూర్ మార్చి 21, ప్రభాతవార్త;** ఆత్మకూరు మండలంలోని జూరాల గ్రామం వద్ద కృష్ణా నదిపై నూతనంగా నిర్మిస్తున్నటువంటి బ్రిడ్జి నిర్మాణం ఆపడం ఎవరి తరం కాదని మక్తల్ నియోజకవర్గం శాసనసభ్యులు రాష్ట్ర పాడి పరిశ్రమ అభివృద్ధి శాఖ మంత్రివర్యులు వాకిటి శ్రీహరి వెల్లడించారు. శనివారం రోజు మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలోని ఎంపీపీ కార్యాలయంలో షాది ముబారక్, కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేసిన అనంతరం మంత్రి ప్రసంగించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు వద్ద ప్రస్తుతం ఉన్నటువంటి సేఫ్టీ బ్రిడ్జి నిర్మాణం కోసం మండలంలోని జూరాల, కొత్తపల్లి గ్రామాలను కలుపుతూ అదనంగా 123 కోట్ల నిధులతో చేపట్టనున్న బ్రిడ్జి నిర్మాణ పనులు కొనసాగుతున్న నేపథ్యంలో బ్రిడ్జినిర్మానం ఆపేందుకు ప్రతిపక్ష పార్టీలకు చెందిన నాయకులు చేస్తున్న ప్రయత్నాలను ప్రజలు తిప్పి కొట్టాలని బ్రిడ్జిని నిర్మాణం ఆపడం ఎవరి తరం కాదని మంత్రి ఈ సందర్భంగా స్పష్టం చేశారు. జూరాల వద్ద నూతనంగా నిర్మిస్తున్నటువంటి బ్రిడ్జి నిర్మాణం పూర్తయితేనే ఆత్మకూర్ పట్టణ రూప రేఖలు మారిపోతాయని నియోజకవర్గంలో భాగంగా నష్టపోయిన ఆత్మకూర్ పట్టణానికి పూర్వవైభవం తెచ్చినట్లుగా అవుతుందని ఆయన ఈ సందర్భంగా అన్నారు. రాష్ట్రంలో కొంతమంది పెద్దలుగా చెప్పుకుంటున్నారు. బ్రిడ్జి నిర్మాణం నిలిపివేసి ఆత్మకూర్ పట్టణ అభివృద్ధికి అడ్డుపడాలని ప్రయత్నాలు కొనసాగిస్తున్నారని అలాంటి ప్రయత్నాలను సహించబోనని ఆరు నూరైనా రాష్ట్ర ముఖ్యమంత్రి చేతులమీదుగా బ్రిడ్జినిర్మాణం ప్రారంభింపచేసేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సమస్యలతో సతమోతున్నప్పటికీ గత శాసనసభ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని అందులో భాగంగానే ప్రతి పేదవాడికి నెలకు 6 కిలోల సన్నబియ్యం, అప్పులు చేసి పెళ్లిళ్లు చేస్తున్నటువంటి ఆడబిడ్డలకు సకాలంలో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను అందజేస్తున్నట్లుగా ఆయన తెలిపారు. ఆత్మకూరు పట్టణానికి ఇప్పటికే అర్హులైన లబ్ధిదారులనుగుర్తించి దాదాపు 300 ఇండ్లను ఇందిరమ్మఇండ్లుగా మంజూరు చేయడం జరిగిందని..

-మిగతా4లో..

## శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయాన్ని ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దుతాం..

- తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్, టూరిజం శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు
- బ్రహ్మోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ.. ఆలయ అభివృద్ధి పనులకు భూమిపూజ



బ్రహ్మోత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న మంత్రి జూపల్లి కృష్ణారావు

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మార్చి 21 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ జిల్లా చారకొండ మండలంలోని రెండవ భద్రాద్రిగా పేరుగాంచిన సిర్సనగండ్ల క్షేత్రం శనివారం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. సిర్సనగండ్ల గుట్టపై వెలిసిన శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయాన్ని ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దుతానని రాష్ట్ర ఎక్సైజ్, టూరిజం శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. రాష్ట్ర పర్యాటక, టూరిజం శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఈ పుణ్యక్షేత్రాన్ని సందర్శించి సీతారామచంద్రస్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న మంత్రికి అర్చకులు, దేవస్థాన అధికారులు పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికారు.మంత్రి జూపల్లి స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సిరసనగండ్ల శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయ అభివృద్ధికి సుమారు రూ.2కోట్లతో చేపట్టే పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణతో కలిసి మంత్రి జూపల్లి కృష్ణారావు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత సంవత్సరం శ్రీరామనవమి సందర్భంగా రాష్ట్ర ఎక్సైజ్, టూరిజం శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఇచ్చిన వాగ్దానం మేరకు ఆలయ అభివృద్ధికి రెండు కోట్ల కేటాయించి మంజూరు చేయడంతో ఆలయానికిమహర్దశ మొదలైంది అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో ఆలయాన్ని భవిష్యత్తులో 100కోట్లతో అన్ని విధాలుగా అభివృద్ధి చేసి చూపిస్తామన్నారు. భక్తుల సౌకర్యార్థం, ఆలయానికి ఆదాయం సమకూరే విధంగా షాపింగ్ కాంప్లెక్స్, పుష్కరిణి ,ఆలయ మరమ్మత్తుల కోసం దాదాపు కోటి నలభై లక్షలకు టెండర్ ఖరారు అయిందన్నారు.రాష్ట్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రాలను పర్యాటక పరంగా అభివృద్ధి చేస్తున్నామని, సిర్సనగండ్లలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని వసతులు కల్పిస్తామని

-మిగతా4లో..

## ఊరకుంట చెరువు పునరుద్ధరణకు శ్రీకారం

- అమృత్ 2.0 ద్వారా నిధులు విడుదల
- రూ. 111.24 లక్షలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- హాజరైన ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ



ఎంపీ, ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేస్తున్న కౌన్సిలర్ కోట్ల ప్రశాంత్ రెడ్డి

**జడ్చర్ల, మార్చి21 ప్రభాతవార్త:** జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని7వ, 24వ వార్డులోని ఊరకుంటచెరువు పునరుద్ధరణ పనులకుశనివారం శ్రీకారం చుట్టారు.స్థానిక ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్‌రెడ్డి, ఎంపీ డీకే అరుణ కలిసి రూ.111.24 లక్షలతో చెరువు పునరుద్ధరణ పనులకు శంకుస్థాపన చేశారు.

**రూ.2 కోట్ల నిధులు మంజూరు చేయండి : ఎమ్మెల్యే, ఎంపీకి కౌన్సిలర్ కోట్ల ప్రశాంత్ రెడ్డి వినతి..** ఊరకుంట చెరువు పునరుద్ధరణకు రూ. కోటి 11. 24 లక్షల నిధులను విడుదల చేయడం హర్షించదగ్గ విషయమని కౌన్సిలర్ కోట్ల ప్రశాంత్ రెడ్డి తెలిపారు. అదేవిధంగా చెరువు సుందరీ కరణ పనులకు మరో రెండు కోట్ల రూపాయలు మంజూరు చేయాలని కోరుతూ జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి, మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణకు కౌన్సిలర్ ప్రశాంత్ రెడ్డి వినతిపత్రం అందజేశారు. జిల్లాలో అన్ యుటిలైజ్ ఫండ్స్ ఉన్నాయని ఎమ్మెల్యే చొరవ తీసుకొని నిధులు మంజూరు చేసి చెరువు సుందరీకరణకు సహకరించాలని కోరారు. మహబూబ్‌నగర్ కలెక్టర్

-మిగతా4లో..

## గోల్‌మాల్ బడ్జెట్

- అంకెల గారడితో ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం
- రూ.3 లక్షల కోట్ల అప్పుచేసి మూడు అంటే మూడు పథకాలు పూర్తిచేయలేని దుస్థితి రేవంత్ రెడ్డిది
- తెలంగాణను తిరోగమనంలోకి నెట్టే బడ్జెట్
- మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

**వనపర్తి, మార్చి 21 ప్రభాతవార్త:** ప్రభుత్వం ప్రకటించిన బడ్జెట్ ప్రజలను తీవ్ర నిరాశకు గురిచేసిందని, రాష్ట్రాన్ని తిరోగమన దిశలో నెట్టే విధంగా ఈ బడ్జెట్ ఉందని ఎద్దేవా చేశారు.శనివారం ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆరు గ్యారంటీలు 11 డిక్లరేషన్లు అన్నిమోసమేనని భారతదేశ చరిత్రలో ప్రజలను ఇంత దగాపు రితంగా మోసం చేసే బడ్జెట్ నేను చూడలేదని దుయ్యబట్టారు. ఎన్నికల డిక్లరేషన్‌లో కాంగ్రెస్ ఇచ్చిన ఒక్క వాగ్దానం నిలుపుకోకుండా మహిళలను, వృద్ధులను, దివ్యాంగులను,విద్యార్థినులను,రైతులను,కార్మికులను,ఉపాధి కూలీలను, హరిజన, గిరిజన, బడుగు బలహీన, మైనార్టీ వర్గాలను

-మిగతా4లో..

# ఈద్ ముబారక్

- ఘనంగా ఈద్ ఉల్ ఫితర్ వేడుకలు
- వివిధ గ్రామాలలోని ఈద్గాల వద్ద ముస్లిం సోదరులు ప్రార్థనలు
- ఒకరికొకరు ఈద్ ముబారక్ అంటూ అలింగనం



- రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యే, ప్రజా ప్రతినిధులు
- శాంతి, సామరస్యాలకు ప్రతీక రంజాన్ గద్వాల జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మార్చి 21 ప్రభాతవార్త:** ముస్లింలు ఈద్ ఉల్ ఫితర్‌ను శనివారం భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా జరుపుకున్నారు. రంజాన్ ఉపవాస దీక్షలు నెలవంకతో శుక్రవారంతో ముగియడంతో శనివారం పండుగను జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఈద్గాలు ఈద్ ఉల్ ఫితర్ ప్రత్యేక నమాజు కోసం వచ్చిన భక్తులతో కిటకిటలడాయి. నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని శ్రీపురం రోడ్డు నగల ఈద్గాలో అల్లామా హఫీజ్, ఆలీం మహమ్మద్ షాకీర్ సిద్దిఖి, హఫీజ్ మహమ్మద్ మహబూబ్ అలీలు రంజాన్ ప్రాముఖ్యత, పవిత్రత గురించి వివరించారు. హఫీజ్ మహమ్మద్ అన్వర్ ఉల్ హక్ ఈదుల్ ఫితర్ ప్రత్యేక నమాజ్ తో పాటు కుత్బను చదివించారు. వక్ఫ్ కాంప్లెక్స్ మేనేజింగ్ కమిటీ కార్యదర్శి అబ్దుల్లా ఖాన్, జమా మస్జిద్ కమిటీ ఉపాధ్యక్షుడు మహమ్మద్ ఖాదర్ ఏర్పాట్లకు సహకరించిన మున్సిపల్ అధికారులు చైర్మన్ ఇతర కౌన్సిలర్లకు జిల్లా స్థాయి అధికారులకు ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు.పండుగ శుభాకాంక్షలు తెలిపిన ప్రజాప్రతినిధులునాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని ఈద్గా వద్ద రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలపడానికి ఎమ్మెల్యే డాక్టర్ కూచకుళ్ళ రాజేష్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ రమణారావు, మున్సిపల్ చైర్మన్ సునేంద్రలతోపాటు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా బీఆర్ఎస్ పార్టీ నాయకులు నాగం శశిధర్ రెడ్డిలతో పాటు ఆపార్టీ కౌన్సిలర్లు నాయకులు తదితరులు ముస్లింలకు పండగ శుభాకాంక్షలు తెలిపారు.



ఈద్గా వద్ద ప్రార్థనలు చేస్తున్న ముస్లిం సోదరులు



ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే

**గద్వాల మార్చి 21,ప్రభాతవార్త:** రంజాన్ పండుగ శాంతి, సామరస్యాలకు ప్రతీకగా నిలుస్తుందని, అన్ని వర్గాల ప్రజలు కలిసిమెలిసి జీవించడానికి దోహదపడుతుందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషాషేక్ అన్నారు.ఈద్ పర్వదినాన్ని పురస్కరించుకుని గద్వాల ఈద్‌గాహ్ వద్ద శనివారం ఉదయం జరిగిన ప్రార్థన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ రంజాన్ పరస్పర గౌరవం, సేవాభావాన్ని, దాన గుణాన్నిపెంపొందించే పవిత్ర మాసమని తెలిపారు. హిందువులు, ముస్లింలు సహా అన్ని మతాల ప్రజలు కలిసిమెలిసి సఖ్యతతో జీవించాలని, సమాజంలో ఐక్యత, సామరస్యాన్ని కాపాడాలని కలెక్టర్ సూచించారు. రాబోయే రోజుల్లో కూడా ఇదే ఐక్యతను కొనసాగిస్తూ జిల్లా అభివృద్ధికి అందరూసహకరించాలని కోరారు. ఈ సందర్భంగా ప్రజలకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.



మత గురువులతో కరాచలం చేస్తున్న గద్వాల కలెక్టర్

అల్లా దీవెనలతో శాంతి నెలకొనాలి... ఎమ్మెల్యే.. గద్వాల ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి మాట్లాడుతూనెల రోజులపాటు ముస్లిం సోదరులు చేసిన ఉపవాస దీక్షల ఫలితంగా అల్లా దీవెనలతో ప్రపంచవ్యాప్తంగా శాంతి నెలకొనాలని ఆకాంక్షించారు.అన్ని కులాలు, మతాల ప్రజలు పరస్పరం గౌరవించుకుంటూ కలిసిమెలిసి జీవించేందుకు రంజాన్ పర్వదినం ఉపకరిస్తుందన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ను, ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డిను పలువురు ముస్లింలు సన్మానించి, ఈద్ శుభాకాంక్షలు తెలియజేశారు. అంతకుముందు ముస్లిం మత పెద్దలు ప్రత్యేక ప్రార్థనలు చేసి తమ సందేశాన్ని వినిపించారు.ఈ కార్యక్రమంలో గద్వాల మున్సిపల్

-మిగతా4లో..

## యెన్నం నాయకత్వం నిబద్ధతకు నిదర్శనం..

- విప్ ఇవ్వడం జిల్లాకే గర్వకరణం
- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డిని ఘనంగా సన్మానించిన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నరసింహారెడ్డి



**మహబూబ్‌నగర్,మార్చి 21 ప్రభాతవార్త:** మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి ప్రభుత్వ విప్‌గాఎంపిక కావడం పట్ల జిల్లా వ్యాప్తంగా ఆనందోత్సాహాలు వెల్లివిరుస్తున్నాయి. మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ప్రభుత్వ విప్‌గా ఎంపికైన సందర్భాన్ని పురస్కరించుకుని, మహబూబ్‌నగర్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను వారి క్యాంపు కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛాలు అందజేసి, శాలువాలతో సత్కరించి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. మల్లు నర్సింహ్మారెడ్డి మాట్లాడుతూ, ప్రజల సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేస్తున్న ఎమ్మెల్యే ప్రభుత్వ విప్‌గా బాధ్యతలు స్వీకరించడం మహబూబ్‌నగర్ జిల్లాకు గర్వకారణమని అన్నారు. ఆయన నాయకత్వం, సేవా తపన, ప్రజల పట్ల ఉన్న నిబద్ధతతో భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు. ప్రభుత్వం తీసుకుంటున్న సంక్షేమ పథకాలనుప్రజలకు చేరవేయడంలో ఆయన కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తనపై ఉంచిన విశ్వాసానికి అందరికీ కృతజ్ఞతలు తెలుపుతూ, ప్రభుత్వ విప్‌గా మరింత బాధ్యతతో పని చేస్తానని తెలిపారు. ప్రజల ఆశలు,అభిలాషలను నెరవేర్చేందుకు ఎల్లప్పుడూ కృషి చేస్తానని, మహబూబ్ నగర్ అభివృద్ధికి కట్టుబడి ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు రాజు గౌడ్, సర్పంచులు రంగయ్య, రఘు నాయక్,రవి, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు రామచంద్రయ్య, గోవింద్ యాదవ్, అశోక్ కుమార్ తదితరులు పాల్గొని ఎమ్మెల్యే కు శుభాకాంక్షలు తెలిపారు.

**అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో :** అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డికి ఘన సన్మానం నిర్వహించారు. కార్యక్రమానికి పెద్ద ఎత్తున అఖిల భారత యాదవ మహాసభ నాయకులు, కార్యకర్తలు హాజరై ఎమ్మెల్యేను గజమాలతో ఘనంగా సత్కరించారు. పూలహారాలు, శాలువాలతో ఆయనకు అభినందనలు తెలియజేసి, ప్రభుత్వ విప్‌గా ఆయన నియామకం జిల్లాకు గర్వకారణమని పేర్కొన్నారు.ఈ సందర్భంగా యాదవ మహాసభ నాయకులు మాట్లాడుతూ, ఎమ్మెల్యే ఎప్పటికప్పుడు ప్రజల సమస్యలను గుర్తించి పరిష్కరించడంలో ముందుండే నాయకుడని కొనియాడారు. ఆయనకు వచ్చిన ప్రభుత్వ విప్ పదవి ప్రజల పట్ల ఆయనకు ఉన్న

-మిగతా4లో..

## సమాజాన్ని చైతన్య పర్చేది కవిత

- సంగీత నాటక అకాడమీ మాజీ ఛైర్మన్ బాద్మి శివకుమార్
- కవులకు ఉగాది పురస్కారం

**జడ్చర్ల, మార్చి21 ప్రభాతవార్త:** కవిత సమాజాన్ని చైతన్య పరుస్తుందని సంగీత నాటక అకాడమీ మాజీ చైర్మన్ బాద్మి శివకుమార్ అన్నారు. ప్రపంచ కవితల దినోత్సవం సందర్భంగా బాదేపల్లి పట్టణంలో జాతీయ సాహిత్య పరిషత్ ఆధ్వర్యంలో ప్రేమ్ ప్రేమ్ రంగా గార్డెన్‌లో ఉగాది కవి సమ్మేళనం అంశం పశ్చిమాసియా యుద్ధం ప్రపంచ పరిణామాలుఅనే అంశంపై కవి సమ్మేళనంలో కవులు పాల్గొని కవిత్వాన్ని వినిపించారు.హైదరాబాద్ స్వధర్మ సేవ ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ,జడ్చర్లలో ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు. తదుపరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉగాది పురస్కారాలు ప్రదానం చేశారు. ముఖ్య అతిథులు మాజీ సంగీత నాటక అకాడమీ చైర్మన్ బాధిమి శివ కుమార్ మాట్లాడుతూ జాతీయ సాహిత్య పరిషత్ ప్రతి సంవత్సరం ఉగాది కవి సమ్మేళనం నిర్వహించి కవులను

మిగతా4లో..



ఉగాది పురస్కారాలు అందుకున్న కవులు

# భక్తిశ్రద్ధలతో రంజాన్ వేడుకలు

-ముస్లిం సోదరులకు ఈద్గా వద్ద శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే వంశీకృష్ణ



ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మార్చి 21 ప్రభాతవార్త:** అచ్చంపేటలో రంజాన్ పండుగను ముస్లింలు శనివారం భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఈద్గా వద్ద మైదానాలు ప్రత్యేక నమాజుకు హాజరైన భక్తులతో కిక్కిరిసిపోయాయి. నియోజకవర్గ కేంద్రంలోని నాగర్‌కర్నూల్ రోడు ్డలో ఉన్న ఈద్గా వద్ద అల్లామా హఫీజ్, ఇమామ్‌లు రంజాన్ పండుగ ప్రాముఖ్యత, పవిత్రత గురించి వివరించారు. అనంతరం ఈద్‌ఉల్‌ఫితర్ ప్రత్యేక నమాజ్ నిర్వహించారు. ఈద్గా వద్ద ముస్లిం సోదరులకురంజాన్ పండుగ శుభాకాంక్షలుతెలపడానికి ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ, మున్సిపల్ ఛైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు, మార్కెట్ కమిటీ ఛైర్మన్ రజిత మల్లేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గోపాల్ రెడ్డిలు హజరై శుభాకంక్షలు తెలిపారు. అదేవిధంగా బీఆర్ఎస్ పార్టీ నాయకులు పోకల మనోహర్, మాజీ మున్సిపల్ చైర్మన్ తులసిరామ్, కౌన్సిలర్లు ఈద్గాల వద్ద వచ్చి ముస్లిం సోదరులకు పండగ శుభాకాంక్షలు తెలిపారు.

## రంజాన్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే జీఎంఆర్



భూత్పూర్ ఈద్గా వద్ద ముస్లిం సోదరులతో ఎమ్మెల్యే జీఎంఆర్

**భూత్పూర్, మార్చి 21, ప్రభాతవార్త :** ముస్లింల పవిత్ర పండుగ రంజాన్ వేడుకలు శనివారం ముస్లిం సోదరులు ఘనంగా నిర్వహించారు. భూత్పూర్ పట్టణ, రూరల్ ప్రాంతాల్లో ఈ వేడుకలు ఘనంగా జరిగాయి. భూత్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని అమిస్తాపూర్, భూత్పూర్ పట్టణాలలో ముస్లింలు నిర్వహించినరంజాన్ వేడుకలలో దేవరకద్ర ఎమ్మెల్యే గవినోళ్ల మధుసూధన్‌రెడ (జీఎంఆర్)పాల్గొని అమిస్తాపూర్, భూత్పూర్ పట్టణాలలోని ఈద్గా వద్ద ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు(ఈద్ ముబారక్) తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జీఎంఆర్ మాట్లాడుతూ మతసామర్యాలకతీతంగా, సామరస్యంగా పండుగలు జరపాలని, దేశంలో హిందూ, ముస్లింలు ఇతర మతాలవారు సోదరభావంతో మెలుగుతున్నారన్నారు. ఎమ్మెల్యే జీఎంఆర్ వెంట భూత్పూర్ పట్టణ మున్సిపాలిటీ చైర్మన్ ముడావత్ బాలకోటి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు లిక్కి నవీన్‌గౌడ్, వార్డు కౌన్సిలర్లు కెంద్యాల పద్మ, పాల్యావత్ లాల్యా, చంద్రకళతో పాటు వివిధ పార్టీలకు చెందిన నాయకులు లిక్కి విజయ్‌గౌడ్, కెంద్యాలమశ్చందర్, కెంద్యాల రాజేష్‌కుమార్, పులగుర్ల మల్లేష్, ముస్లిం నాయకులు ఎండి జమీర్, ఎండి ఫారూక్, ఎండి సాధిక్, ఎండి అహ్మద్, ఎండి యాసిన్, ఎండి జహంగీర్, ముస్లిం మతపెద్దలు పాల్గొన్నారు.

## మతసామరస్యానికి ప్రతీక రంజాన్

● వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



ముస్లిం సోదరులతో ఎమ్మెల్యే, ప్లానింగ్ బోర్డ్ వైస్ చైర్మన్

**వనపర్తి ప్రతినిధి, మార్చి 21 ప్రభాతవార్త:** రంజాన్ పండుగ మతసామరస్యానికి ప్రతీకగా నిర్వ హించుకుంటారని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. శనివారం రంజాన్ పండుగ సందర్భం గా వనపర్తి పట్టణంలోని గోపాలపేట రోడ్‌లో గల ఈద్గా వద్ద ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థన లు నిర్వహించారు. ఈ సందర్భంగా వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ఈద్గా వద్దకు చేరుకుని ముస్లిం సహోదరులకు రంజాన్‌పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలతో నిష్టగాముస్లిం సోదరులు ప్రార్థనలు చేసుకుని పండుగ రోజున ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేసి కుల మతాలకతీతంగా ఈపండగలో పాల్గొని శుభాకాంక్షలు తెలియ జేసు కోవడం ఐక్యతకు మారుపేరని ఎమ్మెల్యే అన్నారు. కార్యక్రమంలో వనపర్తి మున్సిపల్ చైర్మన్ మాధవి రమేష్, వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, పిసిసి సభ్యులు శంకర్ ప్రసాద్, వనపర్తి మండలం మాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి, ఖిల్లా ఘణపురం మండల నాయకులు సాయి చరణ్‌రెడ్డి, జిల్లా యూత్ అధ్యక్షులు ఆదిత్య, వనపర్తి పట్టణ కౌన్సి లర్లు, మాజీ కౌన్సిలర్లు, ముస్లిం సోదరులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు

● మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి



ఈద్గా వద్ద మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి

**మక్తల్ టౌన్, మార్చి21 ప్రభాతవార్త:** మక్తల్ పట్టణంలో పవిత్ర రంజాన్ పండుగ పురస్కరించుకొని ముస్లిం సోదరులకు రంజాన్ పండుగకు మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. పవిత్రమైన రంజాన్ పండుగ పురస్కరించుకుని మక్తల్ పట్టణంలోని ఈద్గావద్ద ముస్లిం సోదరులను కలిసి ఈద్‌ఉల్‌ఫితర్ ఈద్ ముబారక్ రంజాన్ పండుగ ముస్లిం సోదరులు ఘనంగా నిర్వహించారు. మక్తల్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు చిట్టెం రామోహన్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ టౌన్ అధ్యక్షులు జె. చిన్నహన్మంతు, జెడ్పిటిసి లక్ష్మారెడ్డి, బికేఆర్ ఫౌండేషన్ అధినేత బాలకృష్ణారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రాజుల ఆశిరెడ్డి, గుర్లపల్లి సర్పంచ్ గాల్ రెడ్డి, మాజీ మున్సిపాలిటీ కౌన్సిలర్ ఇర్ఫాన్ అన్వర్ హుసేన్, మన్నన్, శివారెడ్డి, గుంటి రఘు, సాదిక్, మిరాజ్, జాకీర్ హుసేన్, ఎన్‌బి నాయుడు, కుర్వ ఆంజి, ముస్లిం మతపెద్దలు, సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి



**నారాయణ పేట, మార్చి21 ప్రభాతవార్త :** నారాయణపేట జిల్లా కేంద్రంలో ముస్లింలకు పవిత్రమైన రంజాన్ పండుగ సందర్భంగా ఈద్గా వద్ద ముస్లిం మైనారిటీ సోదరులకు గౌరవ మాజీ శాసనసభ్యులు, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు యస్. రాజేందర్ రెడ్డి రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్ పర్వదినం అనేది పవిత్ర ఖురాన్ అవతరించిన మహత్తర మాసానికి ముగింపు వేడుక అని పేర్కొన్నారు. ఈ మాసంలో పాటించే ఉపవాస దీక్షలు మనుషుల్లో సహనం, దయ, ప్రేమ, సౌభ్రాతృత్వ భావాలను పెంపొందిస్తాయని అన్నారు. చెడు భావనలు, ద్వేషం, అధర్మాన్ని తొలగించే గొప్ప పండుగల్లో రంజాన్ ఒకటని ఆయన వివరించారు. ముస్లిం సోదరులు చేసే ప్రార్థనలు, అల్లా దీవెనలతో ప్రజలందరికీ సుఖసంతోషాలు కలగాలని, సకాలంలో వర్షాలు కురవాలని, రైతులకు గిట్టుబాటు ధరలు లభించాలని, అన్ని వర్గాల ప్రజలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. చివరగా మరోసారి ముస్లిం సోదరులకు రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ డీసీసీ అధ్యక్షుడు శివకుమార్ రెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు సత్య యాదవ్, మార్కెట్ చైర్మన్ రాంపురం శివారెడ్డి, మాజీ ఎంపీపీ అమ్మకోళ్ల శ్రీనివాస్ రెడ్డి, కౌన్సిలర్లు భరత్, రాము, మాజీ ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు సుదర్శన్ రెడ్డి, విజయసాగర్, రామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మతసామరస్యానికి ప్రతీకగా పండుగలు నిర్వహించుకోవాలి

●కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

●ఘనంగా రంజాన్ పర్వదిన వేడుకలు



రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని నమాజులు చేస్తున్న సోదరీ, సోదరుడు



ముస్లిం సోదరులకు రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

**కల్వకుర్తి, మార్చి 21, ప్రభాతవార్త:** మత సామరస్యానికి ప్రతీకగా పండుగలు నిర్వహించుకోవాలని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పేర్కొన్నారు. కల్వకుర్తి మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో శనివారం ముస్లిం సోదరులు రంజాన్ పర్వదిన వేడుకలను అత్యంత భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించుకున్నారు. రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ఈద్గాల్లో ముస్లిం సోదరులు ఈదు ఉల్ ఫితర్ ప్రత్యేక నమాజ్‌ను గావించారు. కల్వకుర్తి పట్టణం లోని ముస్లిం సోదరులకు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయ ణరెడ్డి, మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్‌కుమార్‌లు రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పవిత్ర ఖురాన్ అవతరించిన రంజాన్ మాసంలో ఉపవాసాలు ఉంటూ పేదల కష్టాలు తెలుసుకొని సహాయం చేస్తూ ఖురాన్ బోధనలు పాటిస్తూ ఎంతో అంకుటితో దీక్షతో అధ్యాత్మిక వాతావరణంలో రంజాన్ పండుగను నిర్వహించుకోవడం ఎంతో గొప్ప విషయ మన్నారు. పవిత్ర ఆరాధనలకు, ధార్మిక చింతనకు, దైవభీతికి, క్రమశిక్షణకు, దయదాన గుణం పెంచుతూ దాతృత్వానికి రంజాన్ నెల తార్కాణంగా నిలుస్తుందన్నారు. ధనిక, పేద తేడా లేకుండా చిన్న పెద్ద వ్యత్యాసం లేకుండా అంత సమానమేనని భావిస్తూ సర్వ మానవళి సమానత్వం, దాన గుణం పెంచుతూ, శాంతి సౌభాతృత్వం చాటుతో రంజాన్ మాసం ఎంతో ప్రత్యేకత చాటుతుందన్నారు. ప్రతి ఒక్కరు కుల, మత బేదాలు లేకుండా శాంతియుత వాతా వరణంలో పండుగలు నిర్వహించుకొని శాంతిని నెలకొల్పలాన్నారు. రంజాన్ పండుగతో ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలని వారు అకాంక్షించారు. అదే విధంగా పట్టణంలోని పలువురు ముస్లిం సోదరుల ఇండ్లలో ఏర్పాటు చేసిన తేనేటి విందు కార్యక్రమంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పాల్గొని ముస్లిం సోదరులకు, వారి కుటుంబసభ్యులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సుదర్శన్‌రెడ్డి, నాయకులు కాయితీ విజయ్ కుమార్‌రెడి , శ్రీకాంత్‌రెడ్డి, మిర్యాల శ్రీనివాస్‌రెడ్డి, చంద్రకాంత్‌రెడ్డి, ముస్లిం సోదరులు తదితరులు ఉన్నారు.

# ఆత్మకూరులో ఈద్గా వద్ద మంత్రి వాకిటి ప్రత్యేక ప్రార్థనలు





ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్న మంత్రి వాకిటి శ్రీహరి, ఎంవి రామన్ పాఠశాలల అధినేత ఎం. శ్రీధర్ గౌడ్

**ఆత్మకూర్ మార్చి 21, ప్రభాతవార్త:** మున్సిపల్ కేంద్రమైన ఆత్మ కూరు పట్టణ సమీపంలోని ఈద్గా వద్ద శనివారం రోజు రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేయడంతో పాటుగా ప్రత్యేక ప్రాంతంలో నిర్వహించారు. శనివారం ఉదయం రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి ఈద్గా వద్దకు చేరు కొని మైనార్టీ సోదరులతో పలు విషయాలు చర్చించారు. ఈ సంద ర్భంగా మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ ప్రేమ, సహనం, శాంతికి ప్రతీక అయినటువంటి రంజాన్ మాసంలో ముస్లిం మైనారి టీ సోదరులు ఉపవాసాలు చేసి ప్రపంచ శాంతికి తోడ్పాటునం దించినటువంటి ముస్లిం మైనారిటీ సోదరులు సమాజంలో కూడా శాంతి సౌభ్రాతృత్వాల నెలకొల్పేందుకు తమ వంతు ప్రయత్నిం చాలని విజ్ఞప్తి చేశారు. ప్రజా ప్రభుత్వం గా చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా రంజాన్ మాసంలో ముస్లిం సోదరులకు ఈద్గాల వద్ద ప్రత్యేక సౌకర్యాలు ఏర్పరచడమే కాకుండా రంజాన్ పండుగ నిర్వహించుకునేందుకు అన్ని రకాల ఏర్పాట్లు అందించడం అభినందించదగ్గ విషయమని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూర్ మున్సిపల్ చైర్మన్ నాగమణి ఆత్మకూరు మార్కెట్ కమిటీ చైర్మన్ రహమతుల్లా వైస్ చైర్మన్ నల్లగొండ శ్రీనివాసులు వనపర్తి జిల్లాప్రధానకార్యదర్శి తులసిరాజుయాదవ్‌కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకట నరసింహారావు, గాలి పంపు శ్రీనివాసులు, మహేష్, రఫీక్, మున్సిపల్ కౌన్సిలర్లుదండు శ్రీనివాసులు, కోట్లతిరుపతయ్య, తది తరులతో పాటుగా పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా రంజాన్ పర్వదిన వేడుకలు

**ఉప్పునుంతల, మార్చి 21 ప్రభాతవార్త:** రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని శనివారం మండలంలో ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో రంజాన్ పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఆయా గ్రామాలలో ప్రత్యేకంగా అలంకరించిన ఈద్గా ల వద్ద ప్రార్థన లు చేశారు. గత నెల రోజుల నుంచి రంజాన్ పర్వదినాన్ని పురస్క రించుకొని దీక్షలు నిర్వహించారు. దీక్ష ముగింపు రోజు నెలవంక కనిపించడంతో ముస్లిం సోదరులు రంజాన్ పర్వదినాన్ని ఘనంగా జరుపుకున్నారు. ముస్లిం సోదరులు చప్పులతో గ్రామ శివారులో ఉన్న ఈద్గా ల వద్దకు వెళ్లి ప్రార్థన చేశారు. అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకుని రంజాన్ శుభాకాంక్షలు, ఈద్ ముబారక్ తెలి పారు. తదుపరి ఇంటికి చేరుకొని షీర్ కుర్మా పాయసాన్ని బంధు మిత్రులతో కలిసి ఆరగించారు. పవిత్రమైనరంజాన్ మాసం విజయ వంతంగా ముగిసి పోవడంతో ముస్లిం సోదరులు భక్తి పారవశ్యంలో మునిగిపోయారు. మండల కేంద్రమైన ఉప్పునుంతలలో మజీద్ కమిటీ అధ్యక్షులుగఫార్ ఆధ్వర్యంలో ర్యాలీతో మర్రిపల్లి మార్గంలో ఉన్న ఈద్గా వరకు వెళ్లారు. అనంతరం ప్రార్థన చేశారు. తదుపరి ఒకరినొకరు ఆలింగనం చేసుకుని అభినందనలు తెలుపుతున్నారు. ముస్లిం సోదరులకు మండలంలోని కాంగ్రెస్, బి ఆర్ఎస్ నాయ కులు ముస్లిం సోదరులకు అభినందనలు తెలిపారు. గ్రామ సర్పంచ్ చింతగాళ్ళ శ్రీనివాసులు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు కట్ట అనంతరెడ్డి ఈద్గా వద్ద ముస్లిం సోదరులకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఈద్గా వద్ద ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐ వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్ర మంలో మజీద్ కమిటీ అధ్యక్షులు ఎంఏ గఫార్ , మన్సూర్ ఖాన్, బషీర్, సయ్యద్ ఉస్మాన్, మహమ్మద్ బురాన్, జహంగీర్, చాంద్ పాషా, ముస్తఫా, నజీర్‌పాషా, జహంగీర్, జిలాని, ఇస్మాయిల్ , హబీబ్, సైదులు, రజాక్, మజీద్, రంజాన్, సమీర్, జహీర్, కాశీం, జహంగీర్ లు పాల్గొన్నారు. అదేవిధంగా మండలంలోని పెనిమిళ్ళ, లక్ష్మాపూర్, వెల్టూర్, మర్రిపల్లి, సదగోడు తదితర గ్రామాల్లో ముస్లిం సోదరులు ఈద్గా లో వద్ద ప్రార్థనలు చేశారు.

**వెల్టూర్‌లో:** శనివారం రంజాన్ పండుగ పర్వదినాన్ని పురస్కరించు కుని మండలంలోని వెల్టూరు గ్రామంలో ముస్లిం సోదరులు ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకొని ఈద్ ముబారక్ తెలుపుకున్నారు. ముస్లిం సోదరులకు పలువురు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఈద్గా వద్ద ప్రార్థన కార్యక్రమంలో పాల్గొన్న ముస్లిం సోదరులు అజీమ్, జబ్బార్, జహంగీర్, కరీం, సమ్మద్, సయ్యద్, నీరంజన్, నసీర్, ఎజ్జాస్, ఖాజా, ఖాదర్, ఫేరోజ్, హాసిని తదితరులు పాల్గొన్నారు.

**బల్మూర్ మండల కేంద్రంలో:** రంజాన్ పర్వదినాన్ని పురస్క రించుకుని నియోజకవర్గంలోని బల్మూర్ మండల కేంద్రంలో శని వారం ముస్లిం సోదరులు రంజాన్ వేడుకలను ఘనంగా జరుపుకు న్నారు. ఈ సందర్భంగా గ్రామానికి సమీపంలో ఉన్న ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ముస్లిం సోదరులు ఒకరి నొకరు ఆలింగనం చేసుకొని అభినందనలు తెలుపుకున్నారు. తదు పరి పార్టీల నేతలు, యువజన సంఘాల నేతలు వారికి ప్రత్యేకంగా అభినందనలు తెలుపుతూ ఆలింగనం చేసుకున్నారు. ముస్లిం సోదరులు తదుపరి విందు భోజనంలో పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు, నాగర్ కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్ రెడ్డి వెంకట్ రెడ్డి, తాండ్ర తిరుపతయ్య, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ రాంప్రసాద్ గౌడ్, మాజీ సర్పంచ్ శ్రీను, మండల జనరల్ సెక్రెటరీ సంపంగి రమేష్, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు రాస మొల్ల మహేష్ యాదవ్, పార్టీ సీరియల్ నాయకులు తాండ్ర శేఖర్, ఎల్ల స్వామి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

**కోయిలకొండ మార్చి 21, ప్రభాతవార్త:** కోయిలకొండ మండలంలో శనివారం ముస్లిం సోదరులు ఎంతో భక్తిశ్రద్ధలతో రంజాన్ పర్వదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రమైన కోయిల కొండ గ్రామం నుంచి ముస్లిం సోదరులు పెద్ద ఎత్తున గ్రామంలోని ఈద్గా దగ్గరకు చేరుకొని అల్లాను స్మరిస్తూ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అల్లా ఆశీస్సులతో ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలతో ఉండా లంటూ అల్లాను ప్రార్థించారు. ప్రార్థనల అనంతరం ఒకరి నొకరు ఆలింగనము చేసుకుంటూ ఈద్ ముబారక్ అంటూ శుభా కాంక్షలు తెలుపుకున్నారు. గ్రామంలోని వివిధ పార్టీలకు చెందిన నేతలు ఈద్గా దగ్గరకు చేరుకొని రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు.

**దామరగిద్ద, మార్చి21 ప్రభాతవార్త :** పవిత్రమైన రంజాన్ పర్వదినం సందర్భంగా గ్రామ సర్పంచ్ అద్దన్ కనికి రెడ్డి ముస్లిం సోదరులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పవిత్ర నెల మనందరికీ శాంతి, సౌభ్రాతృత్వం, సద్భావనలను తీసుకురావాలని ఆకాంక్షించారు. అన్ని వర్గాల ప్రజలు ఆనందంగా, ఐక్యంగా జీవించాలని కోరుకుంటూ ఈ రంజా న్ పర్వదినంప్రతి ఇంటికి సుఖసంతోషాలు నింపాలని మనస్ఫూర్తిగా ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కోయిల్‌కొండ బాల్ రెడ్డి, మాజీ పిఎస్‌సిఎస్ చైర్మన్ పుట్టి ఈదప్ప, ఎం. శ్రీనివాస్, నీలి మణిక్యప్ప, వెంకట్రామిరెడ్డి, రఘు, ఆనంద్, మైనార్టీ నాయకులు ఖాజామియా, మునీర్ తదితరులు పాల్గొన్నారు.

**నారాయణపేట, మార్చి 21 ప్రభాతవార్త:** నారాయణపేట జిల్లా కేంద్రంలో మనసు నిండా నియమ నిష్టలు పాటిస్తూ, నెల రోజుల పాటు భక్తిశ్రద్ధలతో ఉపవాసాలు చేసి, సోదరభావాన్ని పెంపొందించే ఇఫ్తార్ విందులు నిర్వహిస్తూ, మానవత్వాన్ని చాటి చెప్పే దాన ధర్మాలు చేసే పవిత్ర రంజాన్ మాసం ముగింపుగా జరుపుకునే ఈద్ ఉల్ ఫితర్ పర్వదినాన్ని పురస్కరించుకుని, "శివన్న సైన్యం" సభ్యు లు బార్వేటలోని మైనార్టీ సోదరులను స్నేహపూర్వకంగా కలుసుకుని ఈద్ ముబారక్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రంజాన్ అందించే సోదరభావం, ప్రేమ, సహనం, దానధర్మాల సందేశా లను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని పేర్కొన్నారు. అల్లాహ్ ఆశీర్వాదాలు ప్రతిముస్లిం సోదర సోదరీమణుల కుటుంబాలపై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ బండి వేణుగోపాల్, మాజీ కౌన్సిలర్ కార్తీక్, గడ్డం వినోద్, జరంగ్ రాము, షీలా హర్షవర్ధన్ రెడ్డి, మనీ ప్రమోద్, రాజు తదితరులు పాల్గొన్నారు.

**దేవరకద్ర, మార్చి21 ప్రభాతవార్త:** రంజాన్ పండుగను పురస్కరించు కుని శనివారము దేవరకద్ర మండలం మరియు కౌకుంట్ల మండల కేంద్రంతో పాటు ఇస్రంపల్లి, పుట్టపల్లి, వెంకటగిరి, వెంకంపల్లి, గ్రామాలలో ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో రంజాన్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. రంజాన్ సందర్భంగా ఆయా గ్రామాల దగ్గర ఊరి బయట ఉన్న ఈద్గాల దగ్గరికిముస్లిం సోదరులు చేరుకొని అక్కడ ప్రత్యేక ప్రార్థనలుచేశారు. అనంతరంఒకరికి ఒకరు అలింగణం చేసుకుని ఈద్ ముబారక్ ,ఆప్ కు ముబారక్ అంటూ రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కార్యక్రమంలో ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

**రాజాపూర్, మార్చి21 ప్రభాతవార్త:** రంజాన్ మాసంతో సమాజంలో ఐక్యత, శాంతి పరస్పర గౌరవం పెరుగుతుందని రాజాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కుచ్చర్‌కల్ గ్రామానికి చెందిన సుజయ్ చంద్రారెడ్డి అన్నారు. శనివారం కుచ్చర్‌కల్ గ్రామంలో రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని ఈద్గా వద్ద మైనార్టీ సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసం ఉపవాసం ద్వారా కేవలం ఆధ్యాత్మిక శుద్ధి మాత్రమే కాదని, పరస్పర గౌరవం, సహనం వంటి విలువలను కూడా నేర్పిస్తుందనివిభిన్న మతాలు ఉన్నా మనందరి లక్ష్యం శాంతి, మానవత, సౌభ్రాతృత్వమేనని ఐక్యతతో ఉంటేనే సమాజం అభివృద్ధి చెందుతుందని ఈ రంజాన్ పర్వదినం మనలో ప్రేమను పెంపొందించి, సమాజంలో శాంతి, ఐక్యతను బలపరచాలని సుజయ్ చంద్రారెడ్డి అన్నారు.

**జాపూర్ మండల కేంద్రంలో :** పవిత్ర రంజాన్ పర్వదినాన్ని పురస్క రించుకొని రాజాపూర్ మండల కేంద్రంలోని ఈద్గా వద్ద శనివారం ముస్లింలు ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం అక్కడే పలు పార్టీలనాయకులు, కార్యకర్తలు ముస్లిం సోదరులను ఆలింగనం చేసు కుని రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు. పలు పార్టీల నాయకులు, కార్యకర్తలు ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

**చిన్నచింతకుంట, మార్చి21 ప్రభాతవార్త:** రంజాన్ పండుగను ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. నెల రోజులపాటు ఉపవాస దీక్షలు చేపట్టి రంజాన్ రోజున విరమిస్తారు. శనివారం ముస్లిం సోదరులు తమ తమఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు మండల కేంద్రంలోని ఆహమ్మదియా, మహమ్మదీయ ముస్లిం సోదరులు తమ తమ ఈద్గాల వద్దకు వెళ్లి మత పెద్దలు ఖురాన్ పఠనం చేశారు. అల్లా దయవల్ల ప్రతి ఒక్కరూ సంతోషంగా జీవించా లని, సకాలంలో వర్షాలు కురిసి సమృద్ధిగా పంటలు పండాలని అల్లా ను ప్రార్థించినట్లు మత పెద్దలు తెలిపారు. చిన్న, పెద్ద అందరూ ఒకరు ఒకరు ఆ లింగనం చేసుకొని ఈద్ ముబారక్ చెప్పుకున్నారు. మండలంలోని ఆయా గ్రామాలలో ముస్లిం సోదరులు రంజాన్ పండుగను ఘనంగా జరుపుకున్నారు.



ఉప్పునుంతలలో ఈద్గా వద్ద ప్రార్థనలు చేస్తున్న ముస్లిం సోదరులు



వెల్టూర్‌లో ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న ముస్లిం సోదరులు





ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలుపుతున్న సర్పంచ్



ముస్లిం సోదరులను సన్మానిస్తున్న దృశ్యం















## యువత అగ్నివీర్ నియామకాలను సద్వినియోగం చేసుకోవాలి

● వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**వనపర్తి, మార్చి 21 ప్రభాతవార్త:** భారత సైన్యంలో 2027 సంవత్సరానికి గానూ వివిధ కేటగిరీల్లో అగ్నివీర్ పోస్టుల భర్తీకి ఆన్‌లైన్ దరఖాస్తులు ప్రారంభమైనట్లు వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వనపర్తి జిల్లాలోని అర్హులైన అవివాహిత యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. అభ్యర్థులు కేవలం ఆన్‌లైన్ ద్వారా డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.జాయిన్‌ఇండియన్‌ఆర్మీ.ఎన్ఐసి.ఇన్ వెబ్‌సైట్‌లో మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఆన్‌లైన్ దరఖాస్తులకు ఏప్రిల్ 01, 2026 వరకు గడువు ఉందన్నారు. అన్ని అగ్నివీర్ కేటగిరీలకు గరిష్ట వయోపరిమితిని 21 ఏళ్ల నుండి 22 ఏళ్లకు పెంచడం జరిగిందన్నారు.అగ్నివీర్ జనరల్ డ్యూటీ, టెక్నికల్, క్లర్క్/స్టోర్ కీపర్ టెక్నికల్, ట్రేడ్స్‌మెన్ (10వతరగతి 8వతరగతి పాస్) కేటగిరి లకు నియామకాలు జరుగుతాయని చెప్పారు. ఆన్‌లైన్ కామన్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్ (సిఇఇ) అడ్మిట్ కార్డుల కోసం జూన్ 01 నుండి జూన్ 15, 2026 వరకు నిర్దేశించిన వెబ్సైట్ ద్వారా డౌన్‌లోడ్ చేసుకోవచ్చని తెలిపారు. ఈ పరీక్ష తెలుగుతో సహా 13 భాషల్లో అందుబాటులో ఉంటుందన్నారు. ఐటిఐ, డిప్లొమా, ఎన్‌సిసి అర్హత కలిగిన అభ్యర్థులకు బోనస్‌మార్కులు ఇవ్వబడతాయని తెలిపారు. ఈ నియామక ప్రక్రియ పూర్తిగా అత్యంత పారదర్శకంగా నిర్వహించబడుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. ఉద్యోగాలు ఇప్పిస్తామనే మోసగాళ్లను, దళారులను నమ్మి అభ్యర్థులు మోసపోవద్దని, కేవలం ప్రతిభ ఆధారంగానే ఎంపిక జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. సందేహాల కోసం సికింద్రాబాద్ ఆర్మీ రిక్రూటింగ్ కార్యాలయం ఫోన్ నంబర్ 04027740059 ను సంప్రదించవచ్చు.

## మండల ప్రశిక్షణ తరగతులు



**కెటిదొడ్డి మార్చి 21, ప్రభాతవార్త:** మండల పరిధిలోని పాగుంట శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయం సమీపంలో నిర్వహించిన పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహాభియాన్ శిబిరంలో కెటిదొడ్డి మండల ప్రశిక్షణ తరగతులు నిర్వహించడం జరిగింది. శిక్షణ కార్యక్రమాలు ప్రశిక్షణలో మండల స్థాయి తెలియజేయవలసిన నాలుగు ముఖ్య కాలాంశాలపై సమగ్ర శిక్షణ అందించబడింది.04 కాలాంశాలు: అంత్యోదయ ద్వారా సంతృత్యుత్తత కేంద్ర ప్రభుత్వ పథకాలు ,కార్యకర్తల వికాసం, వికసి భారత్ ముందున్న సవాలు, బిజెపి పాత్ర మీడియా సంబంధాలు శిక్షణ కార్యక్రమాలు రాష్ట్రంలో శిక్షణ పొందిన జిల్లా నాయకులు ఈ కాలాంశాలను మండల బిజెపి నాయకులకు వివరించారు.కాలాంశాలలో సమారోప్ కార్యక్రమానికి హాజరైన జిల్లా కోశాధికారి మిర్జాపురం రామచంద్రరెడ్డి ప్రశిక్షణ శిబిరానికి హాజరై ముగింపు పలికారు.పార్టీ సిద్ధాంతాలు, వ్యవస్థాపక విలువలు, సంస్థాగత బలోపేతం మరియు సేవా కార్యక్రమాలపై స్పష్టమైన మార్గదర్శనం చేయబడింది.సిద్ధాంత బలం కార్యాచరణ శక్తి క్రమశిక్షణతోబిజెపి మరింత బలోపేతంచేయాలనే సంకల్పంతో ఈ శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా అధ్యక్షుడు రామచంద్ర రెడ్డి , బలిగేరా శివారెడ్డి, మండల అధ్యక్షుడు శ్రీపాదరెడ్డి ,ఓబిసి మండల అధ్యక్షులు ముంగిలి వీరేష్ , బిజెపి నాయకులు హనిమిరెడ్డి, ఎర్ర భీమ్ రెడ్డి,గోవిందు, డి.వీరేష్, మల్లయ్య,దేవేందర్ రెడ్డి, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీతిమ్మప్ప స్వామిని దర్శించుకున్న అదనపు కలెక్టర్



అదనపు కలెక్టర్‌ని శేష వస్త్రంతో ఘనంగా సన్మానిస్తున్న అర్చకులు

**మల్దకల్ మార్చి21, ప్రభాతవార్త;** జోగులాంబ గద్వాల్ అదనపు కలెక్టర్ రెవెన్యూ లక్ష్మీ నారాయణ కుటుంబ సభ్యులతో శనివారం శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని సందర్శించుకున్నారు. ఇటీవల ఆయన కుమారుడి వివాహం కావడంతో వారితో కలిసి దేవాలయానికి రాగా దేవాలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాద రావు అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికి దేవాలయంలో అర్చనలు నిర్వహించారు. అనంతరం అదనపు కలెక్టర్‌కి స్వామి వారి శేష వస్త్రంతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు తిమ్మారెడ్డి బాబురావు చంద్రశేఖర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## విద్యపై ప్రభుత్వం చిన్నచూపు

-డీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కె. వామన్‌కుమార్

**భూత్పూర్,మార్చి 21,ప్రభాతవార్త:** సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం విద్య పట్ల చిన్నచూపుతోందని డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్(డీటీఎఫ్) రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కె.వామన్‌కుమార్ విమర్శించారు.విద్యారంగానికి బడ్జెట్‌లో 15శాతం నిధులు కేటాయించి విద్యనభివృద్ధి చేస్తామన్న సీఎం రేవంత్‌రెడ్డి గద్దెనెక్కాక విద్యను చిన్నచూపు చూస్తున్నారని ఆరోపించారు.ప్రస్తుత 2027 రాష్ట్ర బడ్జెట్‌లో విద్యకు కేవలం 8.22శాతం మాత్రమే నిధులు కేటాయించడం ద్వారా విద్యపట్ల సీఎం రేవంత్‌రెడ్డికి ఉన్న చిత్తశుద్ధిని చాటుతుందన్నారు.తాను ప్రభుత్వ పాఠశాలల్లో చదివానని,ప్రభుత్వ పాఠశాలల్నిబలోపేతం చేస్తానన్న సీఎంప్రభుత్వ పాఠశాలల్ని 8.22శాతం నిధులతో ఎలా అభివృద్ధి చేస్తారని కె.వామన్‌కుమార్ ప్రశ్నించారు.ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల నిర్వహణ, ప్రీప్రైమరీ నుంచి ఇంటర్ వరకు విద్య ఆ నిధులతో ఎలా సాధ్యమౌతుందని ఆయన ప్రశ్నించారు. ప్రభుత్వ పాఠశాలలకు సరైన నిధుల్లేక భవనాలు అరకొరగా ఉంటున్న పాఠశాలలు వాటి నిర్వహణకు ఈ నిధులు ఎలా సరిపోతాయని,బడ్జెట్‌లో స్కూల్ బిల్డింగ్స్,కొత్తనియామకాల ప్రస్తావన ఊసే లేదని వామన్‌కుమార్ అన్నారు.బడ్జెట్‌లో ఉపాధ్యాయులకు రావాల్సిన డీఏలు,పీఆర్సీల ఊసేలేదని,పదవీ విరమణ చేసే ఉద్యోగ,ఉపాధ్యాయుల చర్చ జరగకుండానే బడ్జెట్ సమావేశాలు ముగించారని పేర్కొన్నారు.ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి పెద్దపీటను వేయాలని డీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కె.వామన్‌కుమార్ డిమాండ్ చేశారు.

## విద్యారంగానికి నిధులను పెంచాలి

◆ పిడిఎస్ యూ జిల్లా ఉపాధ్యక్షులు కె.హర్షవర్ధన్



**దేవరకద్ర,మార్చి 21 ప్రభాతవార్త:** దేవరకద్ర సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహంలో శనివారము పిడిఎస్ యూ జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా పిడిఎస్ యూ జిల్లా ఉపాధ్యక్షులు హర్షవర్ధన్ మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి ఒరిగిందేమీ లేదన్నారు.మొత్తం 3,24,234 కోట్ల బడ్జెట్లో కేవలం విద్యారంగానికి 26,674 కోట్లు మాత్రమే కేటాయించింది. విద్యార్థి సంఘాలు మేధావులు పలుమార్లు సూచనలు చేస్తున్నప్పటికీ వాటిని పట్టించుకోకపోవడం శోచనీయం. దాదాపు 8500 కోట్ల పెండింగ్ స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ ఇవ్వాల్సి ఉండగా బడ్జెట్లో ఆనిధులను కేటాయించకపోవడం రాష్ట్రంలో చదువుతున్న బలహీన వర్గాల విద్యార్థుల పట్ల ప్రభుత్వం చూపిస్తున్న కపట ప్రేమ తెలియజేస్తుందన్నారు. కొఠారి కమిషన్ కనీసం 30 నిధులు కేటాయించాలని చేసిన సూచనలను ప్రభుత్వం పట్టించుకోకపోవడమే కాకుండా రేవంత్‌రెడ్డి ప్రభుత్వమే వేసిన విద్యా కమిషన్ కూడా విద్యారంగానికి 18శాతం నిధులుకేటాయించాలని చెప్పింది.ఎన్నికల మేనిఫెస్టోలో విద్యా భరోసా కార్డులుఇస్తామని హామీ ఇచ్చినేడు బడ్జెట్లో కేటాయించకపోవడం అనేది విద్యార్థులను మోసం చేయడమే అన్నారు. ఇప్పటికైనా విద్యారంగాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రవేశపెట్టిన బడ్జెటును సవరించి విద్యారంగానికి నిధులను పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భానుప్రసాద్, కృష్ణ,రాజు, నవీన్, అనిల్ రామకృష్ణ, శివకుమార్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

**మూసాపేట, మార్చి21 ప్రభాతవార్త:** మండల పరిధిలోని జానంపేట గ్రామపంచాయతీ అనుబంధ గ్రామమైన తాళ్లగడ్డలో ఈనెల 15న అనారోగ్య కారణంగా నారాయణ గౌడ్ మృతి చెందాడు. ముసాపేట మండల గౌడ సంఘం ఆధ్వర్యంలో శనివారం మృతుని కుటుంబ సభ్యులకు పదివేల రూపాయల నగదును ఆర్థిక సహాయంగా అందజేశారు. కార్యక్రమంలో మండల గౌడ సంఘం అధ్యక్షుడు శశిధర్ గౌడ్, గౌడ సంఘం నాయకులు భాస్కర్ చందర్ గౌడ్, నల్ల తిరుపతయ్య గౌడ్, నారాయణగౌడ్ ,భద్రయ్యగౌడ్, చంద్రయ్యగౌడ్, వేణుగోపాల్‌గౌడ్, వేణుగౌడ్ పాల్గొన్నారు.



మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం

## ఛత్రపతి శివాజీ ఆశయాస్ఫూర్తితో పనిచేయాలి

రాష్ట్ర పాడి పరిశ్రమ అభివృద్ధి శాఖ మంత్రి వాకిటి శ్రీహరి



ఛత్రపతి శివాజీ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి వాకిటి శ్రీహరి

**ఆత్మకూర్ మార్చి 21, ప్రభాతవార్త:** సమాజంలో యువతీ యువకులు చత్రపతి శివాజీ ఆసియాస్ఫూర్తితో పని చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని మక్తల్ నియోజకవర్గం శాసనసభ్యులు రాష్ట్ర పాడి పరిశ్రమ అభివృద్ధి శాఖ మంత్రివర్యులు వాకిటి శ్రీహరి విజ్ఞప్తి చేశారు. శనివారం రోజు ఆత్మకూరు మండలంలోని తిప్పడం పల్లి గ్రామంలో చత్రపతిశివాజీ యువసేన ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినటువంటి చత్రపతి శివాజీ భారీ విగ్రహాన్ని గ్రామంలో మంత్రి వాకిటి శ్రీహరి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొహల్లో సామ్రాజ్యానికి వ్యతిరేకంగా సైన్యం చిన్నదే అయినప్పటికీ ధైర్య సాహసాలు ప్రదర్శించి భారతదేశానికి కీర్తి ప్రతిష్ట కల్పించినటువంటి చత్రపతి శివాజీ ఆశయాన్ని కొనసాగించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. చత్రపతి శివాజీ మహారాజ్‌కి తన తల్లి గురువుగా మారి విద్యా బోధనలు చేయడమే కాకుండా ధైర్య సాహసాలు నేర్పిన వీరమయితగా పేర్కొంటూ ప్రస్తుత సమాజంలో తల్లిదండ్రులు కూడా తమ పిల్లలను క్రమశిక్షణతో పెంచడమే కాకుండా ధైర్య సాహసాలు నూరిపోయారని ఆయన విజ్ఞప్తి చేశారు.ఉమ్మడి ఆత్మకూరు మండలంలో అభివృద్ధి పరుగులు పెడుతున్న విషయాన్ని గుర్తించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.మండలంలో అక్కడక్కడమంచినీటి సమస్య నెలకొన్న విషయం తన దృష్టికి వచ్చిందని వేసవికాలంలో మంచి నీటి ఎద్దడి నివారణకోసం అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నట్లుగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ సుచిత్రమ్మ అధ్యక్షత వహించగా ఉపసర్పంచ్ గట్టు యాదవ్ తో పాటుగా ఆత్మకూరు మున్సిపల్ చైర్‌పర్సన్ నాగమణిమార్కెట్ కమిటీ చైర్మన్ రహమతుల్లా వైస్ చైర్మన్ నల్లగొండ శ్రీనివాసులు వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి తులసిరాజు యాదవ్ ఆత్మకూరు మండల పార్టీ అధ్యక్షులు పరమేష్,పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు

● నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే కూచుకుల్ల రాజేష్ రెడ్డి



ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి

**బిజినేపల్లి, మార్చి 21 ప్రభాతవార్త:** పేదల సొంతింటి కలను నిజం చేసేందుకు అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు ఉండాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ కల అని ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి అన్నారు. కారుకొండ వట్టెం గ్రామాల్లో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంతో కాంగ్రెస్ ప్రభుత్వం పేదలసొంతింటి కలనునిజం చేస్తుందన్నారు. అర్హులైన లబ్ధిదారులు ఇందిరమ్మ ఇంటిని పూర్తిచేసుకుని గృహప్రవేశం చేయడం ఎంతో సంతోషాన్ని కలిగించింది అని అన్నారు. గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, రోడ్లు, నీటి సదుపాయం, విద్యుత్‌వంటి మౌలిక వసతులను మరింత మెరుగుపరుస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మిద్దె రాములు,అమృత్ రెడ్డి, వెంకట్రావు, నీలం శాంతయ్య శ్రీనివాస్ గౌడ్ శ్రీశైలం మిద్దె మల్లేష్ బాల్రాజ్ భగవంతు గౌడ్ వినీత్ గౌడ్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామ నవమి బ్రహ్మోత్సవాల గోడ పత్రిక విడుదల

ఉప్పునుంతలలో బ్రహ్మోత్సవాలు విజయవంతంగా జరుపుకోవాలి : అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ



**ఉప్పునుంతల, మార్చి 21 ప్రభాతవార్త:** అచ్చంపేట నియోజకవర్గం లోని ఉప్పునుంతల మండల కేంద్రంలో శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకొని జరుపుకునే బ్రహ్మోత్సవాలు విజయవంతంగా జరుపుకోవాలని టి పిసిసి ఉపాధ్యక్షుడు, నాగర్ కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ పిలుపునిచ్చారు. శనివారం ఉప్పునుంతలలో జరుపుకునే శ్రీరామ నవమి బ్రహ్మోత్సవాల గోడ పత్రికను ఎమ్మెల్యే చేతుల మీదుగాప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శ్రీరామనవమి పర్వదినం పురస్కరించుకొని ఉప్పునుంతలలో శ్రీ కేదారేశ్వర ఆలయ కమిటీ, తేరు ఉత్సాహ కమిటీ ఆధ్వర్యంలో జరుపుకునే కార్యక్రమాలు విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. గోడ పత్రిక విడుదల చేసిన వారిలో ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణతో పాటు నాగర్ కర్నూల్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గంగాపురం రాజేందర్, అచ్చంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంతటి రజిత మల్లేష్,అచ్చంపేట మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు, మాజీ ఎంపీపీ తిప్పర్తి అరుణ నరసింహారెడ్డి, డిసిసి ఉపాధ్యక్షుడు కట్టఅనంతరెడ్డి, ఉప్పునుంతల గ్రామసర్పంచుచింతగాళ్ళ శ్రీనివాసులు,కొత్త పెద్ద జంగిరెడ్డి, అచ్చంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అడుపాల గోపాల్ రెడ్డి, సీనియర్ న్యాయవాది మస్తాన్, అచ్చంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రత్లావత్ కృష్ణ, అంతటి శేఖర్ గౌడ్,దాసు, పత్యానాయక్ పాల్గొన్నారు.

## పల్లె ప్రకృతి వనంలో చెట్లను నరికిన గుర్తుతెలియని వ్యక్తులు



చెట్లను నరికి వేసిన దృశ్యం



నరికివేసిన చెట్లను పరిశీలిస్తున్న ఫారెస్టు అధికారులు, నాయకులు

**దేవరకద్ర, మార్చి21 ప్రభాతవార్త :** దేవరకద్ర మండల పరిధిలోని నార్లోనికుంట గ్రామంలో ఏర్పాటు చేసిన పల్లె ప్రకృతి వనంలో గత రాత్రి పూట దాదాపు 50 నుండి 60 చెట్లను కొందరు గుర్తుతెలియని వ్యక్తులు గొడ్డలితో నరికి వేయడం జరిగిందని గ్రామ సర్పంచ్ లక్ష్మి దేవమ్మ పాలకవర్గ సభ్యులు శనివారము జిల్లా ఫారెస్ట్ అధికారులకు ఫిర్యాదు చేశారు. నార్లోని కుంట గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పల్లె ప్రకృతి వనాన్ని గత 6 సంవత్సరల క్రితం ఏర్పాటుచేయడం జరిగింది. నిన్న రాత్రి పూట దాదాపు 50 నుండి 60 వరకు రకరలైన చెట్లను నరికి వేసిన వారిపై తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా అధికారులను కోరుతున్నాము. చెట్లను నరికి వేసిన స్థలాన్ని జిల్లా ఫారెస్ట్ అధికారులు వాసు, రాధాశ్రీ, సందర్శించారు. చెట్లను నరికి వేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని వారు తెలిపారు.

## మాదిగల పట్ల కాంగ్రెస్ పార్టీ వివక్ష

నాగర్‌కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కమిటీలో మాదిగలకు తీవ్ర అన్యాయం : ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఎడెలి ఆంజనేయులు



మాట్లాడుతున్న ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఎడెల్లి ఆంజనేయులు

**ఉప్పునుంతల, మార్చి 21 ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీ నాగర్ కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కమిటీ లో మాదిగలకు తీవ్ర అన్యాయం జరిగిందని ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఎడెలి ఆంజనేయులు మాదిగ అన్నారు.శనివారం మండల కేంద్రమైన ఉప్పునుంతలలో ఏర్పాటుచేసిన సమావేశంలో నాగర్ కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ 32 మంది సభ్యులతో కూడిన కమిటీని విడుదల చేయడం జరిగిందని,అధిక జనాభా కలిగినమాదిగ సామాజిక వర్గానికి కేవలం ఒకరికి మాత్రమే అవకాశం ఇచ్చి మాదిగ జాతిని అవమానించారని ఆయన తీవ్రంగా మండి పడ్డారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో సుమారు 15 లక్షల మంది మాదిగలు ఉన్నప్పటికీ నాయకత్వ పదవుల విషయంలో వారిని పక్కకు పెట్టడంతీవ్రఅన్యాయమని పేర్కొన్నారు.ఇది ప్రజాస్వామ్య పాలన కాదని, మాదిగలను అణచి వేసే విధానమని ఆయన ప్రశ్నించారు.గతంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ మాదిగలను కేవలం కూలీలు, డబ్బు గాళ్ళు గా మాత్రమే చూసే దృక్కోణం సరికాదని అన్నారు. మాదిగలకు నాయకత్వం వహించే అర్హత ఉందని, వారి కృషితో గెలిచిననాయకులు ఇప్పుడువారికి అవకాశంఇవ్వడంలో వెనుకడుగు వేయడం సరికాదన్నారు. నాగర్ కర్నూల్ జిల్లాలోని ఎంపీ, ఎమ్మెల్యేలు ఉద్దేశపూర్వకంగా మాదిగా నాయకత్వాన్ని అణచివేస్తున్నారని ఆయన ఆరోపించారు. అగ్రవర్ణాల ఆధిపత్యంలో కాంగ్రెస్ పార్టీ నడుస్తుందని సామాజిక న్యాయం క్షీణిస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ప్రస్తుతం ప్రకటించిన డీసీసీకమిటీని వెంటనే రద్దు చేసి జనాభా ప్రాతిపదిక మాదిగలకు సాముచిత ప్రాతినిధ్యం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. జిల్లా అధ్యక్షులుగా మాదిగ నాయకులను నియమించడంతోపాటు లోక్ సభ, రాజ్యసభలో తగిన రాధా ఇవ్వాలని కోరారు.కాంగ్రెస్ పార్టీ తన వైఖరి మార్చుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు విస్తరిస్తామని హెచ్చరించారు. ఆయనతోపాటు భాను మల్లేష్, అంజి, మధు, విజ్ఞేషలు పాల్గొన్నారు.

## బాదేపల్లి ఈద్గాలో ఘనంగా ఈద్ ఉల్ ఫితర్



ముస్లిం సోదరులకు పండగ శుభాకాంక్షలు తెలియజేస్తున్న మాజీ మంత్రి డాక్టర్ సి. లక్ష్మారెడ్డి

**జడ్చర్ల, మార్చి 21 ప్రభాతవార్త:** జడ్చర్ల పట్టణంలోని బాదేపల్లి ఈద్‌గాహ్‌లో ఈద్‌ఉల్‌ఫిత్ర్ పండుగను అత్యంత ఉత్సాహంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా వేలాది మంది ముస్లిం సోదరులు ఈద్ నమాజ్‌ను సమూహంగా చేసి దేశం సమాజం అభివృద్ధి, శాంతి కోసం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈద్ నమాజ్‌ను బాదేపల్లి జామా మసీదు ఇమామ్ హాజీ హాఫిజ్ మహమ్మద్ ఆరిఫుద్దీన్ నిర్వహించగా, మౌలానా హాజీ హాఫిజ్ మహమ్మద్ అలీమ్‌ద్దీన్ ఈద్ పర్వదినం ప్రాముఖ్యతపై ప్రత్యేక ప్రసంగం చేస్తూ ముస్లింలు ఐక్యత, సోదరభావంతో ముందుకు సాగాలని సూచించారు. ఈ సందర్భంగా ఈద్ కమిటీ జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి, తెలంగాణ మాజీ ఆరోగ్యశాఖ మంత్రి డా. సి.లక్ష్మారెడ్డి, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కమలాకర్, మున్సిపల్ కమిషనర్ లక్ష్మారెడ్డి తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా డీసీఎంఎస్ డైరెక్టర్ మహ్మద్ సత్తార్ ఆశిక్ ను ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి, మాజీ మంత్రి డా.సి. లక్ష్మారెడ్డి ఈద్‌ఉల్‌ఫిత్ర్ శుభాకాంక్షలు తెలియజేశారు.

## అల్లా దయతో అందరూ సుభిక్షంగా ఉండాలి

■ కాంగ్రెస్ సేవాదళ్ నాయకులు ఉమర్

**నవాబుపేట,మార్చి 21 ప్రభాతవార్త:** రంజాన్ పర్వదినం సందర్భంగా నవాబుపేట మండల ప్రజలు అల్లా దయతో సుభిక్షంగా ఉండాలని ముస్లింలకు కాకర్జాలకు చెందిన కాంగ్రెస్ సేవాదళ్ నాయకులు ఉమ్మర్ శుభాకాంక్షలు తెలిపారు. మండల వ్యాప్తంగా రంజాన్‌వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.పవిత్ర దివ్య ఖురాన్ అవతరించిన ఈగొప్ప మాసంలో కఠోర ఉపవాస దీక్షలకు రంజాన్ ఒక ముగింపు వేడుక అని తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా జరుపుకొనే అతిపెద్ద గొప్ప పండుగల్లో ఒకటి రంజాన్ అని కొనియాడారు. చెడు భావనలను, అధర్మాన్ని, ద్వేషాన్ని రూపుమాపే గొప్ప పండుగ రంజాన్ అని, ఈ పవిత్ర మాసం ఉపవాసదీక్షలు, ప్రేమ, దయ, సర్వ మానవాళికి సమానత్వాన్ని బోధించే సౌభ్రాతృత్వ గుణాలను పంచుతుందని ఆయన తెలిపారు.

## కారు ఢీకొని వ్యక్తి మృతి



ప్రమాదంలో మృతి చెందిన మల్లేష్

**మిడ్జిల్, మార్చి 21 ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని కొత్తపల్లి గ్రామ శివారులో 167 వ జాతీయ రహదారిపై కారు ఢీకొని వ్యక్తి మృతి చెందారు పోలీసుల తెలిపిన వివరాలకు ప్రకారం రాణిపేట గ్రామానికి చెందిన మల్లేష్ (32) వ్యక్తిగత పనుల నిమిత్తం జడ్చర్లకు వెళ్లారు. పనులు ముగించుకొని తిరిగి వస్తున్న కారు ఢీకొట్టడంతో మల్లేష్ అక్కడికక్కడే మృతి చెందారు. సమాచారం అందుకున్న ఎస్ఐ శివనాగేశ్వర నాయుడు ఘటన స్థలంలో చేరుకొని వివరాలు సేకరించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై తెలిపారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం



మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం చేస్తున్న మురళి సాగర్

**వనపర్తి, మార్చి 21 ప్రభాతవార్త :** వనపర్తి పట్టణంలోని 19వ వార్డుకు చెందిన బిఆర్ఎస్ కార్యకర్త జగదీష్ ప్రమాదవశాత్తు నల్ల చెరువులో పడి మృతి చెందారు . విషయం తెలుసుకున్న స్థానిక కౌన్సిలర్ సూగూరు మురళిసాగర్, కుటుంబ సభ్యులకు ఐదు వేలఆర్థిక సహాయాన్ని అందించారు.దగ్గరుండి దహన సంస్కారాలు చేయించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు సాకలి సత్యం,సూగురు రాజుసాగర్,నరసింహ, నరేందర్, రవి, ఫక్రుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## బైరంపల్లిలో అర్ధరాత్రి చోరీ



చోరీ జరిగిన ఇంటిని పరిశీలిస్తున్న పోలీసులు

**మిడ్జిల్, మార్చి 21 ప్రభాతవార్త:** గుర్తు తెలియని వ్యక్తులు తాళం వేసిన ఇళ్లలోకి చొరబడి చోరీకి పాల్పడిన సంఘటన మండలంలోని బైరంపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. బాధితుల వివరాల ప్రకారము బైరంపల్లి గ్రామానికి చెందిన మల్లేష్ కుటుంబ సభ్యులు ఊరికి వెళ్లారు. ఇంటి వద్ద ఉన్న వాళ్ళ అమ్మ రాత్రి వేరే వాళ్ళ ఇంటి వద్ద ఉండడంతో శుక్రవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ఇంట్లో చోరీకి పాల్పడ్డారు. శనివారము తెల్లవారుజామున కుటుంబ సభ్యులు వచ్చి చూడగా తలుపులు, బీరువాలు తెరిచి ఉండడంతో వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. బీరువాలో ఉన్న 15 తులాల వెండి అరతులము బంగారము, రూ.5000 నగదు చోరీకి గురైనట్లు బాధితులు పోలీసులకు తెలిపారు. చోరీ జరిగిన ఇంటిని ఎస్ఐ పరిశీలించారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై శివనాగేశ్వర్ నాయుడు తెలిపారు.

## నల్ల చెరువులో పడి వ్యక్తి మృతి

**వనపర్తి క్రైమ్, మార్చి 21 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా కేంద్రంలో విషాద ఘటన చోటుచేసుకుంది. 19వ వార్డుకు చెందిన జగదీష్ అనేవ్యక్తి నల్ల చెరువులోపడి అనుమానాస్పదంగా మృతి చెందారు. సమాచారంఅందుకున్న పోలీసులు వెంటనే ఘటనాస్థలికి చేరుకుని మృతదేహాన్ని చెరువు నుంచి బయటకు తీసి పరిశీలించారు.ఈ ఘటనపై పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

## రంజాన్ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎంపీపీ బరిగల సుదర్శన్

**మిడ్జిల్, మార్చి 21 ప్రభాతవార్త:** రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని ముస్లిం సోదరులకు మాజీ ఎంపీపీ బరిగల సుదర్శన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులతో కలిసి ప్రార్థనలో పాల్గొన్నారు. రంజాన్ పండుగ సోదర భావము ప్రేమ సహనానికి ప్రత్యేకత నిలుస్తుందని పేర్కొన్నారు. సమాజంలో ఐక్యత పరస్పర గౌరవం పెంపొందించి ఈపవిత్ర పండుగ అందరికి శాంతి సౌభాగ్యం తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండలనాయకులు గంజి కృష్ణ,వరుణ్‌రాజు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న మాజీ మంత్రి వాకిటి శ్రీహరి

## జూరాల బ్రిడ్జి నిర్మాణం ఆపడం ఎవరితరం కాదు : మంత్రి వాకిటి శ్రీహరి

(మొదటి పేజీ తరువాయి)

మరో 1500 మందికి ఇందిర మైండ్ లను మంజూరి చేసే బాధ్యత తీసు కుంటానని మంత్రి స్పష్టమైన హామీ ఇచ్చారు. అంతకు ముందుగా పట్టణం లోని ఏడు,10వ వార్డులలో నూతనంగా నిర్మించుకున్నటువంటి ఇందిరమ్మ ఇండ్లను రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి ఇంటి దంపతులకు సారే పెట్టి బట్టలు పంపిణీ చేయడమే కాకుండా ఇంటి నిర్మాణాలను ప్రారంభించారు. ఈ కార్య క్రమంలో ఆత్మకూరు మార్కెట్ కమిటీ చైర్మన్ రహమతుల్లా, మున్సిపల్ చైర్ పర్సన్ నాగమణి, మున్సిపల్ వైస్ చైర్మన్ నల్లగొండ శ్రీనివాసులు, వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మొగిలి గంగాధర్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి తులసిరాజుయాదవ్, మండలం పార్టీ అధ్యక్షులు పరమేష్ కాంగ్రెస్ పార్టీసీనియర్ నాయకులుమనివర్ధన్‌రెడ్డి, మహేష్, గాలి పంపు శ్రీనివాసులు, మున్సిపల్ కౌన్సిలర్లు దండు శ్రీనివాసులు, సద్దల తులసి వెంకట్ రాములు, షాజిదా బేగం, కోట్ల తిరుపతయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఊరకుంట చెరువు పునరుద్ధరణకు శ్రీకారం


శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి, ఎంపీ డీకే అరుణ

(మొదటి పేజీ తరువాయి)

మహబూబ్‌నగర్ కలెక్టర్ సంబంధిత జిల్లా అధికారులు దృష్టికి తీసుకెళ్లి నిధుల మంజూరు అయ్యేలా కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఎంపీ ఎమ్మెల్యేలు సానుకూలంగా స్పందించినట్లు కౌన్సిలర్ తెలిపారు. కార్యక్ర మంలో కమిషనర్ లక్ష్మారెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ కోనేటి పుష్పలత, వైస్ చైర్ పర్సన్ పాలాది సారిక, కౌన్సిలర్లు ఉమాదేవి, ఉమా శంకర్ గౌడ్, సుంకసారిరమేష్, చైతన్యచౌహన్, బిజెపి మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు సాహితీరెడ్డి, జడ్చర్ల పట్టణ అధ్యక్షుడు అమర్నాథ్, రాధాకృష్ణ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## గోల్‌మాల్ బడ్జెట్

(మొదటి పేజీ తరువాయి)

మోసం చేసి చరిత్రలోకి ఎక్కిందని నిరంజన్‌రెడ్డి ఆరోపించారు. ఈ సమావే శములో జిల్లా అధ్యక్షులు గట్టుయాదవ్ అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్, మాజీ ఎంపిపి కృష్ణా నాయక్, గంధం పరం జ్యోతి, గోపాల్‌పేట మండల అధ్యక్షులు బాలరాజు, పెబ్బేరు మండలం అధ్యక్షులు వనం రాములు, కర్రెస్వామి, నాయకులు ధర్మానాయక్, దేవర్ల నరసింహా, నాగన్న యాదవ్, నారాయణ నాయక్, జోహెబ్ హుస్సేన్, మహేశ్వర్‌రెడ్డి, చిట్యాలరాము, వడ్డేరమేష్, మందరాము, శంకర్ ఉన్నారు.

## యెన్నం నాయకత్వం నిబద్ధతకు నిదర్శనం..


అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు సన్మానం

(మొదటి పేజీ తరువాయి)

నిబద్ధతకు, కృషికి లభించిన గుర్తింపు అని అభిప్రాయపడ్డారు. ఎమ్మెల్యే ఈ సందర్భంగామాట్లాడుతూ తనపై ఉంచిన విశ్వాసానికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకట నర్సయ్య, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, నాయకులు శాంతన్న యాదవ్, సాయిలు యాదవ్, పెద్ద గొల్ల నర్సింహులు యాదవ్, టంకర కృష్ణయ్య యాదవ్, శ్రీనివాస్ యాదవ్, చందుయాదవ్, గోవింద్ యాదవ్ పాల్గొన్నారు.

## సమాజాన్ని చైతన్య పర్చేది కవిత



(మొదటి పేజీ తరువాయి)

గుర్తించి ఉత్తమ కవిగా అవార్డు ఇవ్వడం ఎంతో గర్వకారణంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ జ్యోతి అల్వాల్ రెడ్డి, కౌన్సిలర్ కోట్ల ప్రశాంత్ రెడ్డి, బిజెపి మహిళ మోర్చా జిల్లా అధ్యక్షురాలు సాహితి రెడ్డి, జాతీయ సాహిత్య పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డా. ఉమ్మెత్త మహేశ్వర్, పాలమూరు జిల్లా అధ్యక్షులు ఇరివెంటి వెంకటేశ్వర శర్మ, ప్రధాన కార్యదర్శి పూదత్తు కృష్ణమోహన్, జాతీయ సాహిత్య పరిషత్ కవులు అధ్యక్షురాలు పద్మలీల, కిరణ్ మై, జయ ప్రకాష్, భాస్కర్, దార్ల రాఘవేంద్ర చారి, సాకేత్ ప్రవీణ్, అనంతరాములు, జానకిరాములు, చిగుళ్లపల్లి లక్ష్మీనారా యణ, గోనెల రాధాకృష్ణ, నరేష్‌గౌడ్, అనంత రాములు, నిమ్మయ్య గౌడ్ కవులు తమ కవిత్వాన్ని వినిపించారు. స్వధర్మ సేవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఫౌండేషన్ ఉగాదిఅవార్డ్స్ అందుకుంటున్న చిత్తూరు రామకృష్ణ జానకి రాములు గౌడ్, జంగయ్య, డా. మధుసూదన్, పద్మలీల, సదాశివయ్య ఈ కార్యక్రమంలో స్వధర్మ సేవా ఫౌండేషన్ సభ్యులు శివకుమార్, నవీన్, వేద వ్యాస్, సాగర్, భరత్ కుమార్ సభ్యులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి డిఎన్‌ఆర్ ఆర్థిక సాయం

**ఊర్కొండ, మార్చి 21 ప్రభాతవార్త :** మండలంలోని జకినాలపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని అమ్మపల్లి తండాకు చెందిన రమావత్ వాల్య అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాధారం మాజీ సర్పంచ్, కాంగ్రెస్ మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ద్యాప నిఖిల్ రెడ్డి (డిఎన్‌ఆర్) మృతుడి కుటుంబానికి కాంగ్రెస్ నాయకుల ద్వారా రూ.5000/ అందజేశారు. ఈ కార్యక్రమంలోకాంగ్రెస్ పార్టీ నాయకులు దేవిలాల్, ఇస్లావత్ శ్రీను, వత్యవత్ దేశ్య, భాస్కర్, రాము, హరికిషన్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ కాలనీలో యువకుడి ఆత్మహత్య

**నారాయణపేట, మార్చి 21 ప్రభాతవార్త :** నారాయణపేట జిల్లా కేంద్రంలోని బీసీ కాలనీలో విషాద ఘటన చోటుచేసుకుంది. బోయ బాలప్ప కుమారుడు అనిల్ (20) ఆత్మహత్యకు పాల్పడినట్లు సమాచారం. స్థానికుల వివరాల ప్రకారం తల్లి మందలించిందనే మనస్తాపంతో ఈ అఘాయిత్యానికి పాల్పడి నట్లు చెబుతున్నప్పటికీ, దీనిపై అధికారికంగా స్పష్టమైన ఆధారాలు లేవని తెలుస్తోంది. బీసీ కాలనీ పార్క్ సమీపంలోని గుట్టపై ఉన్న చింత చెట్టుకు ఉరివేసుకుని యువకుడు ప్రాణాలు తీసుకున్నట్లు సమాచారం. విషయం తెలుసుకున్న పోలీసులు వెంటనే ఘటన స్థలానికి చేరుకుని పరిశీలనలు చేపట్టారు. మృతదేహాన్ని పోస్టుమార్టంనిమిత్తం జిల్లా ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు అని ఎస్సై వెంకటేశ్వర్లు తెలిపారు.

# మతసామరస్యానికి ప్రతీక రంజాన్

**ఉపవాస దీక్ష ద్వారా ఆత్మశుద్ధి**
**కాంగ్రెస్ హయాంలో మైనార్టీల సంక్షేమం**
**ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి**
**మహబూబ్‌నగర్‌లో ఘనంగా రంజాన్ వేడుకలు**
**పాల్గొన్న మేయర్, డిప్యూటీ మేయర్**



**మహబూబ్‌నగర్ బ్యూరో, మార్చి 21 ప్రభాతవార్త:** రంజాన్ పర్వదినం మానవత్వం, ప్రేమ, మతసామరస్యానికి ప్రతీక అని ప్రభుత్వ విప్, మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. రంజాన్ పర్వదినం పురస్కరించుకుని నగరంలోని ఈద్గా ప్రాంగణంలో ఖౌమి ఏక్తా కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వేలాదిమంది ముస్లిం సోదరులు ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు (నమాజ్) నిర్వహించారు. అనంతరం ఆయన ముస్లిం సోదరులను కలిసి హృదయపూర్వకంగా పవిత్ర రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్ పండుగ మనుషుల మధ్య ప్రేమ, సహనం, పరస్పర గౌరవాన్ని పెంపొందించే పవిత్ర పర్వదినమని తెలిపారు. ఉపవాస దీక్ష ద్వారా ఆత్మశుద్ధి సాధించి, బలహీన వర్గాలకు తోడ్పాటు అందించాలని ఈ పండుగ మనకు సందేశం ఇస్తుందని అన్నారు. దేశంలో శాంతి, సౌభ్రాతృత్వం, అభివృద్ధి మరింత బలోపేతం కావాలని ఆకాంక్షి ంచారు. అలాగే నగరంలో అన్ని వర్గాల ప్రజలు తమ తమ పండుగలను ఆనందంగా జరుపుకుంటూ సోదరభావంతో కలిసిమెలిసి జీవించాలని పిలుపునిచ్చారు.

మన పూర్వీకులు చూపిన ఐక్యత మార్గంలోనే ముందుకు సాగాలని సూచించారు. రాబోయే రోజుల్లో ప్రజా ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు అమలు చేస్తోందని, ప్రతి అర్హుడికి సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని ఎమ్మెల్యే గారు పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, నగర మేయర్ శ్రీమతి గుమ్మాల మమత శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్ రెడ్డి, డీసీసీ అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మిథున్ రెడ్డి, టీపీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వినోద్ కుమార్, జిల్లా ఒలింపిక్ సంఘం అధ్యక్షులు ఎన్.పీ. వెంకటేష్, జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం పర్సన్ ఇంచార్జీ గోనెల శ్రీనివాసులు, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షులు సత్తూరు చంద్రకుమార్ గౌడ్, తదితరులతో పాటు నగర కార్పొరేటర్లు, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.


ఈద్గా వద్ద ముస్లిం సోదరులకు రంజాన్ పండగ శుభాకాంక్షలు తెలిజేస్తున్న ఎమ్మెల్యే, తదితరులు

## రంజాన్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ

**ఉప్పునుంతల, మార్చి 21 ప్రభాతవార్త:** మతసామరస్యానికి ప్రతీక, రంజాన్ మాసం చాలా పవిత్రమైనదని టి పిసిసి ఉపాధ్యక్షుడు, నాగర్ కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణఅన్నారు. శనివారంరంజాన్ పర్వదినాన్ని పురస్కరిం చుకుని అచ్చంపేట పట్టణంలోని ఈద్గా వద్ద ముస్లిం సోదరులకు ప్రత్యేకంగా అభినందనలు తెలుపుతూ ఆలింగనం చేసుకొని ప్రతి ముస్లిం సోదరులకు అభినందనలు తెలిపారు. ముస్లిం సోదరి ,సోదరీమణులు సోదర భావంతో ముందుకు సాగాలని ఆకాంక్షిస్తూ, ప్రతి ముస్లిం సోదరులకు, కుటుంబసభ్యులకు ప్రత్యేకంగా రంజాన్ పర్వదినసందర్భంగా అభినందనలు తెలిపారు. ముస్లిం సోదరులకు అభినందనలు తెలిపిన వారిలో టి పిసిసి ఉపాధ్యక్షుడు, నాగర్ కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గంగాపురం రాజేందర్, అచ్చంపేట మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు, అచ్చంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంతటి రజిత మల్లేష్, అచ్చంపేట డివిజన్ పోలీస్ అధికారి పల్లె శ్రీనివాసులు, అచ్చంపేట సీఐనాగరాజు, ఎస్సై సద్దాం, అచ్చంపేట వ్యవసాయ మార్కెట్ మాజీచైర్మన్ శ్రీనివాసులు, అచ్చంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆడుపాల గోపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ యువ నేత, పార్టీ సీనియర్ నాయకులు కపిలవాయి చంద్రమో హన్, మాజీ ఎంపీపీ రామనాథం, పార్టీ నాయకులు న్యాయవాది సుధాకర్, కొండూరు చంద్రశేఖర్, మున్సిపల్ కౌన్సిలర్ గౌరీ శంకర్, తగరం శ్రీనివాసులు ,అచ్చంపేట పట్టణ పార్టీ అధ్యక్షుడు, జిల్లా కాంగ్రెస్ పార్టీ కోశాధికారి కటకం రఘురాం, ఆకుల వెంకటేష్, టౌన్ కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు మహేష్ యాదవ్, బిసి జెఎసి చైర్మన్ కాశన్న యాదవ్, శ్రీ ఉమామహేశ్వర దేవస్థాన కమిటీ డైరెక్టర్ పవన్ కుమార్, హుస్సేన్, రాష్ట్ర నాయకులు శత్రు నాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొండూరు చంద్రశేఖర్, లక్ష్మణ్, మహబూబ్ అలీ, రంగా పూర్ నిరంజన్ షావలి చైర్మన్ రఫీ, అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ వ్యక్తిగత సహాయకుడు సోహెబ్, రాజగోపాల్ పాల్గొన్నారు.


అచ్చంపేట పట్టణంలో ముస్లిం సోదరులకు ఆలింగనం చేసుకొని అభినందనలు తెలుపుతున్న ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ

# ఈద్ ముబారక్



(మొదటి పేజీ తరువాయి)

చైర్ పర్సన్ జయలక్ష్మి, వైస్ చైర్మన్ శంకర్, పలువురు కౌన్సిలర్లు, ముస్లిం మైనారిటీ సంఘాల ప్రతినిధులు, ఇతర ప్రజాప్రతినిధులు, అధికా రులు, తదితరులు పాల్గొన్నారు.

**దేవరకద్ర,మార్చి21 ప్రభాతవార్త:** పవిత్ర రంజాన్ మాసంముగింపును పురస్కరించుకొని కౌకుంట్ల మండల ముస్లిం సోదరులు ఆనందోత్సహాల మధ్య ఈద్‌ఉల్‌ఫితర్ పండు గను ఘనంగా జరుపుకున్నారు. ఉదయం మసీదులో ప్రత్యేక నమాజులు నిర్వహించి, పరస్పరం అలింగణం చేసుకుంటూఒకరికొకరు ఈద్ ముబారక్ అంటూ శుభా కాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పెద్దలు, చిన్నారు లు, కొత్త బట్టలు ధరించి కుటుంబసభ్యులు బంధువులతో కలిసి పండుగను ఆనందంగా జరుపుకున్నారు. ముస్లిం సోదరులు పేదలకు జకాత్, ఫిత్రా, అందజేసి తమ ఆనం దాన్ని పంచుకున్నారు. పండగ సందర్భంగా ఇళ్లలో ప్రత్యేక వంటకాలు తయారుచేసి బంధుమిత్రులతో కలిసి ఆనం దంగా గడిపారు. ఈద్ పండుగ సోదరా భావం ఐక్యతకు ప్రతికగానిలుస్తుందని మత పెద్దలుతెలిపారు. అనంతరం ముస్లిం సోదరులకు ప్రజాప్రతినిధులు వివిధ పార్టీల నేతలు ప్రముఖులు పండుగ శుభాకాంక్షలు తెలిపారు.


ఈద్గా దగ్గర మాట్లాడుతున్న కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్


ఈద్ ముబారక్ శుభాకాంక్షలు తెలుపుతున్న దృశ్యం

## సోదరభావం, ఐక్యతకు ప్రతీక రంజాన్

**మైనార్టీ సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది : ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి**

**జడ్చర్ల, మార్చి 21 ప్రభాతవార్త:** రంజాన్ పండుగ సోదరభావం, ప్రేమ, సహనానికి ప్రతీకగా నిలుస్తుందని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి పేర్కొన్నారు. రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోనిపాతబజార్, జడ్చర్ల, కావేరమ్మపేట ప్రాంతాల లో నిర్వహించిన రంజాన్ వేడుకలలో శనివారం జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరుల తో కలసి ప్రార్థనల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వారికి రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. సమాజంలో ఐక్యత, పరస్పర గౌరవం పెంపొందించే


ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి

ఈ పవిత్ర పండుగ అందరికీశాంతి, సౌభాగ్యం తీసుకురావాలని ఆకాంక్షిం చారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల అభివృద్ధికి కట్టుబడి ఉందని, ముఖ్యంగా మైనార్టీ సంక్షేమానికి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని తెలిపారు. ప్రతి కుటుంబంఅభివృద్ధి చెందేలా ప్రభుత్వం చర్యలుతీసుకుంటోందని అన్నారు. ఈ కార్యక్రమాలలో స్థానిక ప్రజాప్రతి నిధులు, ముస్లిం పెద్దలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయాన్ని ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దుతాం..


అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న మంత్రి జూపల్లి కృష్ణారావు


ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న మంత్రి జూపల్లి కృష్ణారావు

(మొదటి పేజీ తరువాయి)

మంత్రి పేర్కొన్నారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా సుదూర ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు సకల వసతులు కల్పించాలని, ఆలయ చైర్మన్, సభ్యులు, వాలంటీర్లు, భక్తులకు అసౌకర్యంకలగకుండా చర్యలు తీసుకోవా లన్నారు. అనంతరం ఈ నెల 26 నుంచి జరగనున్న స్వామివారి బ్రహ్మోత్సవాల గోడపత్రికను (పోస్టర్) ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఉమా, ఆలయ చైర్మన్ రామ శర్మ, స్వర్గం ఆంజనేయులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బలరాం గౌడ్ ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గుండె వెంకట్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న మాజీ మంత్రి వి.శ్రీనివాస్ గౌడ్

## అన్నీ వర్గాలకు నిరాశే..

- రాష్ట్ర బడ్జెట్ అంకెల గారడి మాత్రమే..
- బీసీలకు అన్యాయం : మాజీ మంత్రి వి.శ్రీనివాస్ గౌడ్

**మహబూబ్‌నగర్ మార్చి 21 ప్రభాతవార్త:** ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ అన్నీ వర్గాలను నిరాశపరిచిందని, ఇది కేవలం అంకెల గారడి మాత్రమేనని మాజీ మంత్రి వి.శ్రీనివాస్ గౌడ్ అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లా డారు. మూడో బడ్జెట్ ప్రభుత్వం సంక్షేమం పథకాలపై ఎక్కువ దృష్టి పెడుతుంది అనుకున్నారు కానీ పెట్టలేదని, మూడు బడ్జెట్ లు పూర్తి అయినా ఎవరికి న్యాయం చేయలేదన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారం టీలు..11 డిక్లరేషన్ లకు అనుగుణంగా బడ్జెట్ రూపాకల్పన లేదన్నారు. బీసీలకు ఏడాదికి రూ. 20 వేల కోట్లు ఐదేండ్లకు లక్షకోట్లు ఇస్తామని ఇప్పుడు కేవలం3.85 శాతం మాత్రమే కేటాయించారని విమర్శించారు. సీపీఎస్ రద్దు చేస్తామని ప్రభుత్వం మాట తప్పిందని, పని చేస్తున్న ఉద్యోగులకు వేతనాలు సరిగ్గా ఇవ్వడం లేదు ..పదవి విరమణ పొందిన వారికి వారికి ఇవ్వాల్సిన రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వడం లేదని, అన్నం పెట్టె రైతు ఇబ్బందుల్లో ఉన్నాడన్నారు. రైతు బందు ఇవ్వడం లేదు. కరెంటు సరిగ్గా ఇవ్వడం లేదు..యూరియా సరిగా అందించలేదు.. పండించిన తరువాత కనీసం గిట్టుబాటు ధర ఇవ్వడం లేదని దుయ్య బట్టారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రాజెక్టులు, గురుకులాలు, మెడికల్ కాలేజీలు, ప్రభుత్వ అస్పత్రులు పెద్ద మొత్తంలో అభివృద్ధి చేసి రాష్ట్ర సంపద పెంచామని తెలిపారు. రాష్టాన్ని తిరోగమనంలోకి నెట్టే బడ్జెట్ ఇది. అంకెల గారడీ తప్పసంక్షేమ బడ్జెట్ కాదు. అన్నీ పార్టీలు రాజకీయాలకు అతితంగా ఒత్తిడి తీసుకువచ్చి అన్నీ వర్గాలకు సంక్షేమ ఫలాలు అందె బడ్జెట్ రూపాకల్పన చేసేందుకు ఒత్తిడి తేవాలన్నారు. సమావేశంలో మైనారిటీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఇంతియాజ్, మున్సిపల్ మాజీ చైర్మన్ నర్సింహులు, పార్టీ పట్టణ అధ్యక్షులు శివరాజ్, మాజీమార్కెట్ కమిటీ చైర్మన్ రెహమాన్‌కార్పొరేటర్లు, మాజీ కౌన్సిలర్స్, పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## బడ్జెట్లో విద్యకు ప్రాధాన్యత ఏది ?

**గిరిజన విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డా. వడ్త్యావత్ రమేష్ నాయక్**



**జడ్చర్ల, మార్చి 21 ప్రభాతవార్త:** రాష్ట్ర బడ్జెట్లో విద్యకు అతితక్కువ నిధులు కేటాయించడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు గిరిజన విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డా.వడ్త్యావత్ రమేష్ నాయక్ అన్నారు. జడ్చర్లలోని బీసీ బాలుర కళాశాల వసతిగృహంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. పదోతరగతి బోర్డు పరీక్షలు తొలగిస్తూ ప్లస్ వన్, ప్లస్ టూ విధానానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టడాన్ని వ్యతిరేకిస్తూ గిరిజన విద్యార్థి సంఘం, బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు వెంకటేష్ తో కలిసి సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం నిన్న ప్రవేశపెట్టిన బడ్జెట్ యందు విద్యకు తీవ్ర అన్యాయం చేస్తూ విద్యకు కనీసం 20శాతం ఉండాల్సిన బడ్జెట్ కేటాయింపులు కేవలం తొమ్మిది శాతం కేటాయించడం అనేది భవిష్యత్తులో అంచెలంచెలుగా ప్రభుత్వం పేదలకు విద్యకు దూరం చేసే విధంగా కార్యాచరణ ఉన్నట్లుగా స్పష్టం అవుతుందన్నారు. ఇలాంటిఅప్రయోజనబడ్జెట్ కేటాయింపులను తీవ్రంగా వ్యతిరేకిస్తూ వెంటనే ప్రభుత్వం విద్యకు అత్యధిక ప్రాధాన్యతను కల్పి స్తూ బడ్జెట్ సవరణ చేసి అత్యధికంగా బడ్జెట్ యందు ఇరవై శాతం నిధులు కేటాయించాలని అదేవిధంగా పదోతరగతి బోర్డు పరీక్షలు రద్దు చేస్తూ ప్లస్ వన్, ప్లస్ టూ విధానాన్నీ అమలు చేసేందుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టడానికి అధ్యయనం చేస్తూ కార్యాచరణ చేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. పదో తరగతి పరీక్షలురద్దు చేసి ప్లస్‌వన్, ప్లస్ టూవిధానా న్నీ అమలుచేయాలనేఆలోచనను ప్రభుత్వం విరమించుకోవాలని డిమాం డ్ చేశారు. ప్రస్తుతం ఉన్నగురుకులాలు, ఆశ్రమ పాఠశాలలు, కేజీబీవీ, నవోదయ, ఆదర్శ, వసతిగృహాలు, ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశా లలు, కళాశాలలలో నాణ్యమైన విద్యావిధానం, మౌలిక, వసతి సదుపా యాలు కల్పించే విధంగా ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేయాలని కోరారు. పేదలకు నాణ్యమైన విద్యను అందించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గిరిజన విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు డా. వడ్త్యావత్ రమేష్ నాయక్, బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు వెంకటేష్, బీసీ జాగృతి సేన మండల అధ్యక్షులు గొడుగు నరసింహాలు పాల్గొన్నారు.

## ఈద్గా వద్ద బందోబస్తు పరిశీలన

**ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఎస్పీ డి.జానకి**

**మహబూబ్‌నగర్ బ్యూరో, మార్చి 21 ప్రభాతవార్త:** పవిత్ర రంజాన్ మాసంలో నెలరోజులపాటు ఉపవాసాలు నిర్వహించిన ముస్లిం సోదర సోదరీమణులు ఈద్ పర్వదినాన్ని భక్తి శ్రద్ధలతో జరుపుకుంటున్న సందర్భంగా మహబూబ్‌నగర్ పట్టణంలోని ఈద్గా వద్ద ఏర్పాటు చేసిన భద్రతా, బందోబస్తు ఏర్పాట్లను జిల్లా ఎస్పీడి. జానకి స్వయంగా పరిశీలిం చారు. ఈ సందర్భంగా ముస్లిం సోదర సోదరీమణులకు ఎస్పీ హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ఉన్న ఈద్గాల వద్ద, జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు సంబంధిత పోలీస్‌అధికారులు, సిబ్బంది పటిష్టమైనబందోబస్తు ఏర్పాట్లు చేపట్టారు. ప్రార్థన కార్యక్రమం అనంతరం చిన్నారులకు మరియు ముస్లిలందరికీ ఈద్ ముబారక్" అంటూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీమాట్లాడుతూరంజాన్ పర్వదినాన్ని శాంతి, సామరస్య వాతావరణం లో ఆనందంగా జరుపుకోవాలని కోరారు. ప్రజల భద్రత దృష్ట్యా పోలీస్ శాఖ తరఫున పటిష్టమైన భద్రతా చర్యలు తీసుకున్నామని తెలిపారు. ప్రార్థనలకు వచ్చే భక్తులకుఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయడంతో పాటుట్రాఫిక్ అంతరాయం లేకుండా ప్రత్యేక చర్య లు చేపట్టినట్లు తెలిపారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా జిల్లావ్యాప్తంగా పోలీస్ అధికారులు, సిబ్బంది అప్రమ త్తంగా విధులు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. పండుగ సందర్భంగా నిరంతర పెట్రోలింగ్ కొనసాగిస్తూ ప్రజలకు భద్రత కల్పిస్తామని తెలిపారు. ఈ బందోబస్తు ఏర్పాట్లలో అదనపు ఎస్పీ ఎన్.బి. రత్నం, ఏఆర్ అదనపు ఎస్పీ సురేష్ కుమార్, డీఎస్పీ వెంకటేశ్వర్లు, వన్ టౌన్ ఇన్స్పెక్టర్ అప్పయ్య, ఉమెన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేందర్ రెడ్డి, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ పవిత్ర రంజాన్ పర్వదినం అందరి జీవితాల్లో ఆనందం, శాంతి, సౌభ్రాతృత్వంనింపాలని జిల్లాఎస్పీ డి. జానకి ఆకాంక్షించారు.


ఈద్గా వద్ద బందోబస్తును పర్యవేక్షిస్తున్న జిల్లా ఎస్పీ జానకి